

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవసరం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 26 • పేజీలు : 12 • శనివారం 26 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

- వాయు కాలుష్యంపై కేంద్రం కీలక సూచనలు



**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెటడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మిగతా 7లో

## వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అవసరం

- భారత రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం కోసం వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అత్యవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు.రాష్ట్రంలోని నాలుగు ఉన్నత విద్యా సంస్థల స్నాతకోత్సవాల్లో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి చత్తీస్గఢ్ చేరుకున్నారు. రాయ్పూర్లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ మిగతా 7లో

## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా




**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలం ఆరు నెలలు మాత్రమే పదవిలో మిగతా 7లో

## మోదీతో జర్మనీ ఛాన్సలర్ సమావేశం

- ◆ ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు
- ◆ రక్షణ,వాణిజ్యం,ఇంధన రంగాలపై విస్తృత స్థాయిలో చర్చలు
- ◆ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చిన ఒలాఫ్ స్కోల్జ్
- ◆ భారత్,జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉన్నాం
- ◆ జర్మనీ వీసాలు 20 వేలు నుంచి 90 వేలకు పెంపు..
- ◆ వెల్లడించిన భారత ప్రధాని నరేంద్రమోదీ



**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** భారత ప్రధాని నరేంద్ర మోదీతో జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించేందుకుగాను శుక్రవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై మిగతా 7లో



## నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

పార్టీ నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

- ◆ టిడిపి పార్టీని మరింత బలోపేతం చేయాలి
- ◆ నామినేటెడ్ పదవుల భర్తీపై నేతలతో చర్చలు
- ◆ సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు
- ◆ నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చలు
- ◆ కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక
- ◆ మొదటి దశలో ఇచ్చిన నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా
- ◆ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా ఏర్పాట్లు
- ◆ తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా..
- ◆ రూ.100తోనే తెదేపా సభ్యత్వం

**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):** తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభం కానుంది. దీంతో కార్యక్రమం అమలుపై ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే తెదేపా సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో మిగతా 7లో



## ఉచిత సిలిండర్ పథకం..

- ◆ ఉచిత సిలిండర్‌కు 29 నుంచి బుకింగ్స్
- ◆ ఈ రెండు ఉంటే.. ఉచిత గ్యాస్ సిలిండరు
- ◆ 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి డబ్బు జమ
- ◆ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** ఏపీ ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన ఉచిత సిలిండర్ పథకానికి ఈనెల 29 నుంచి బుకింగ్స్ చేసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈనెల 30న సీఎం చేతుల మీదుగా తొలి మిగతా 7లో

## హైదరాబాద్ అభివృద్ధి జరగాలి



- ◆ మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి
- ◆ వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- ◆ సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** మూసీ పునరుజ్జీవాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ మిగతా 7లో

## కాలినడకన తిరుమల వెళ్తున్నారా..?



- తితిదే తాజా సూచనలు ఇవే - ఆరోగ్య సమస్యలుంటే నడక మార్గంలో రావద్దు - గుండె సంబంధిత వ్యాధులుంటే జాగ్రత్త
- నడక మార్గ భక్తులకు టిటిడి ముందస్తు హెచ్చరిక

7లో

## ఉచితంగా ఇసుక సరఫరా

- ఉచిత ఇసుక పాలసీ ఉత్తర్వులు జారీ
- కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా ఆదేశాలు
- పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలకు ఆదేశం



**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** ఏపీలో ఉచిత ఇసుక పాలసీ– 2024లో సీనరేజ్ ఛార్జిని మాఫీ చేస్తూ ప్రభుత్వం మిగతా 7లో

## వాస్తవాలు రాయాలి

- ◆ జగన్ ఏదైనా చేయించగలడు..
- ◆ వైఎస్ అభిమానులకు షర్మిల సంచలన లేఖ
- ◆ మూడు పేజీల్లో కుటుంబ వ్యవహారాలపై వివరణ
- ◆ జగన్ ఆస్తి పంపకాల్లో చేసిన మోసాలపై ఏకరువు



**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** సాక్షి పేపర్, ఛానెల్‌లో తనపై ప్రసారం చేస్తున్న వార్తలపై స్పష్టతను ఇస్తూ.. ఇవీ మిగతా 7లో

## ఒడిశాలో తీరం దాటిన దానా తుఫాన్



- ◆ తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు
- ◆ గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు
- ◆ తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు
- ◆ నేటి వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదు

**విశాఖ,అక్టోబరు 25(ఆంధ్రప్రత్రిక):** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం మిగతా 7లో



## చిత్ర పరిశ్రమకు శుభవార్త

- ◆ తెలుగు పరిశ్రమ విజయవాడకు తరలిరావాలి
- ◆ సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుంది..
- ◆ అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ
- ◆ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర పర్యాటకంపై దృష్టి సారిస్తోందని రాష్ట్ర పర్యటకశాఖ మిగతా 7లో

## అల్లు అర్జున్ పిటిషన్‌పై విచారణ..

- ◆ సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఎపి హైకోర్టులో ఊరట
- ◆ నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దు
- ◆ 6న తగిన ఉత్తర్వులిస్తామని తెలిపిన ఎపి హైకోర్టు



**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక):** ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు. తమపై నమోదు చేసిన కేసులను కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌రెడ్డి వేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ మిగతా 7లో

# ఈ నెల 27న డయాబ్ ఎండో కాన్ 2024

- ఆధునిక చికిత్సలు, నవీన ఆవిష్కరణలపై వైద్య ప్రముఖుల ప్రసంగాలు
- ప్రఖ్యాత ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి గోల్డ్ మెడల్ ప్రదానం
- యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ యలమంచి సదాశివరావు
- డయాబ్ ఎండో కాన్ 2024 బ్రోచర్ ఆవిష్కరణ




**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ఈనెల 27వ తేదీ ఆదివారం నాడు డయాబ్ ఎండో కాన్ 2024 వైద్య సదస్సును నిర్వహిస్తున్నట్లు యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ప్రఖ్యాత మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. సూర్యారావుపేటలోని వైడీఆర్ఎఫ్ రీసెర్చ్ సెంటర్ నందు శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నగరంలోని జీఆర్టీ గ్రాండ్ హెూటల్ నందు ఈ సదస్సు జరుగుతుందని చెప్పారు. యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా డయాబెటిస్ సదస్సు నిర్వహిస్తున్నామని, ఎండోక్రైనాలజీ విభాగాన్ని కూడా జతచేసి, ఈ ఏడాది డయాబ్ ఎండో కాన్ 2024కు రూపకల్పన చేశామని అన్నారు. ఈ సదస్సులో 25 మంది నిష్ణాతులైన వైద్య ప్రముఖులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారని, మొత్తం 500 మందికి పైగా వైద్యులు హాజరవుతారని పేర్కొన్నారు. ఎండోక్రైనాలజీ, డయాబెటిస్ విభాగాలకు సంబంధించిన ఆధునిక చికిత్సలు, నవీన ఆవిష్కరణల గురించి తెలుసుకునేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా ఉంటుందని అన్నారు. మధుమేహ వ్యాధి చికిత్సల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని, ఆధునిక చికిత్సా విధానాలపై అధ్యయనం చేసేందుకు, తద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ సదస్సు ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. వైద్య చికిత్సలు, పరిశోధనా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రతి ఏటా బంగారు పతకాన్ని ప్రదానం చేస్తూ వస్తున్నామని, ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి ఈ ఏడాది గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు. మధుమేహ వ్యాధి చికిత్సా పద్ధతులు పూర్తిగా ఆధునికతను సంతరించుకున్నాయని, నియంత్రణలో శరీర బరువును అదుపులో ఉంచుకోవడం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ప్రీ డయాబెటిస్ దశలోనే తగు జాగ్రత్తలు పాటిస్తే మధుమేహం ముప్పు నుండి తప్పించుకోవచ్చని సూచించారు. టైప్-1 డయాబెటిస్ ను అడ్డుకోవడానికి నూతన ఔషధాలు అందుబాటులోకి వచ్చాయని, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, జీవన విధానాల్లో మార్పులు, సరైన చికిత్సలు తీసుకోవడం ద్వారా మధుమేహ వ్యాధిని తిప్పికొట్టవచ్చని వెల్లడించారు. మధుమేహ వ్యాధి తీవ్రంగా ఉండటం వల్ల గుండెపోటు వంటి అనేక ప్రాణాంతక సమస్యలకు దారితీస్తోందని అన్నారు. మధుమేహం, ఎండోక్రైనాలజీ విభాగాలకు సంబంధించిన అనేక అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారు రెండు సీఎంఈ క్రెడిట్స్ అందిస్తున్నట్లు డాక్టర్ సదాశివరావు చెప్పారు. 2002లో యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించామని, నాటి నుండి అనేక అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వస్తున్నామని డాక్టర్ సదాశివరావు తెలియజేశారు. డయాబ్ ఎండో కాన్ 2024 బ్రోచర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైడీఆర్ఎఫ్ ట్రస్టీ డాక్టర్ హిమన యలమంచి, సెక్రటరీ డాక్టర్ ఐశ్వర్య యలమంచి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ అమూల్య యలమంచి పాల్గొన్నారు.

## పెండింగ్ బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలి

- బాధితులకు సాయమందించడంలో బీమా కంపెనీల కృషి ప్రశంసనీయం
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థల కృషి ప్రశంసనీయమని.. ఇంకా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని బీమా సంస్థలకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా సూచించారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా.. రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హాతో కలిసి బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన క్లెయిమ్‌లు, పరిష్కరించిన క్లెయిమ్‌లు, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లపై చర్చించారు. 12,632 మోటార్ వాహనాల క్లెయిమ్‌లు, 2,794 ఆస్తుల క్లెయిమ్‌లతో కలిపి మొత్తం 15,426 క్లెయిమ్‌లు నమోదు కాగా 605 ఉపసంహరణ, 325 తిరస్కరణకు గురైన క్లెయిమ్‌లు పోనూ 14,496 నికర క్లెయిమ్‌ల్లో ఆన్ అకౌంట్, అండర్ ఆక్షన్‌తో సహా 97.16 శాతం మేర సెటిల్‌మెంట్ చేయడం జరిగిందని రవాణా శాఖ అధికారులు వివరించారు. రూ. 136.52 కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌పీ సిసోడియా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంపై మొదట్నుంచీ ప్రత్యేకంగా దృష్టిసారించారని.. క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థలు మెరుగైన పనితీరు కనబరచాయని, ఇదే స్ఫూర్తితో పెండింగ్‌లో ఉన్న ద్విచక్ర, త్రిచక్ర, ప్రైవేటు కారు, ట్యాక్సీ, వాణిజ్య వాహనాలతో పాటు కుటుంబాలు, దుకాణదారులు, ఎస్ఎంఈ, ఎంఎస్ఎంఈ ఆస్తుల నష్టాలకు సంబంధించిన క్లెయిమ్‌లను కూడా త్వరిగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ డీటీసీ సీహెచ్ మోహన్, డీటీసీ (ఐటీ) ఎం.పురేంద్ర, బీమా కంపెనీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## బాదం పప్పులతో దీపావళి వేడుకలను ఆరోగ్యవంతంగా మలుచుకోండి



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** దీపకాంతుల పండుగ దీపావళి వేడుకల సమయంలో ఆరోగ్యాన్ని కాపా డుకోవడానికి, బరువు పెర గడం, రక్తంలో చక్కెర పెరుగు దలను నివారించడానికి ఈ రుచుల స్వీకరణ పట్ల జాగ్రత్త వహించడం చాలా అవసరం. బాదం వంటి పోషకమైన ఎంపికలను చేసుకోవటం ఆరోగ్యంపై రాజీ పడకుండా పండుగలను ఆస్వాదించడానికి సమర్థవంతమైన మార్గం. బాదంపప్పులో ప్రోటీన్, కాల్షియం, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి 15 ముఖ్యమైన పోషకాలు, విటమిన్ ఇ ఉన్నాయి. వాటిలోని అధిక ఫైబర్, ప్రోటీన్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ప్రతి రోజూ ఒక గుప్పెడు బాదంపప్పులను తీసుకోవడం వల్ల అవి కార్బోహైడ్రేట్ ఆహారాల ప్రభావాన్ని తగ్గించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

## సామ్‌సంగ్ హెల్త్ నుంచి మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్




**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయ పడటానికి వీలుగా సామ్‌సంగ్ హెల్త్ యాప్2నకు మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్1ని జోడించినట్లు భారతదేశ అతిపె ద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్‌అయిన సామ్‌సంగ్ ప్రక టించింది. ఈ ఫీచర్ వినియోగ దారులకు వారికి సిఫారసు చేయబడిన లేదా ఓవర్ ది కౌంటర్ మందుల విధానాన్ని ట్రాక్ చేయడానికి వీలు కల్పించడమే కాకుండా ముఖ్యమైన వైద్య సమాచారం, చిట్కాలను కూడా అందిస్తుంది. రక్తపోటు, మధుమేహం, పిసిఒఎస్, పిసిఒడి, సకాలంలో మోతాదులు అవసరమయ్యే ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి చికిత్సలో ఉన్న వారికి మందులకు కట్టుబడి ఉండే స్థిరత్వాన్ని ట్రాక్ చేయడంలో ఈ ఫీచర్ సహాయపడుతుంది. సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో మెడికేషన్స్ ఫీచర్‌ను జోడించడంతో, వినియోగదారులు తమ మందులను మరింత సౌకర్యవంతంగా నిర్వహించగలరని నోయిడాలోని సామ్‌సంగ్‌రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ క్యుంగ్యున్ రూ పేర్కొన్నారు.

### నేటి నుండి 2025 ఫిబ్రవరి, 28 వరకు 21వ

## అఖిల భారత పశుగణన ప్రక్రియ

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** నేటి నుండి వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి 28 వరకు జిల్లా వ్యాప్తంగా 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ జరుగుతుందని, నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గణన ప్రక్రియను శుక్రవారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నిధిమీనా, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ రావు ఇంటి వద్ద నుండి పశుసంవర్ధక శాఖ జేడీ యం. హనుమంతరావు ఇతర అధికారులతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి 2025 ఫిబ్రవరి, 28 వరకు నిర్వహించే 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేస్తారన్నారు. జిల్లాలోని 7 లక్షల రెండువేల900 కుటుంబాలను సందర్శించి వివరాలు సేకరిస్తారన్నారు. వికసిత్ ఆంధ్ర ప్రణాళిక రూపకల్పనకు పశుగణన ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. పశుగణన దేశవ్యాప్తంగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. అన్ని సాధుజంతువుల వివరాలు అనగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు మిథున్స్ యాక్స్, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు మరియు కుందేళ్లు, పక్షిజాతులైన కోళ్లు, బాతులు, టర్కీకోళ్లు, మరియు ఇతర పెంపుడు జంతువుల వంటి 16 రకాల వివరాలు గణన చేస్తారన్నారు. ఇందుకు జిల్లాలో అన్ని మండలాలకు అవసరమైన సిబ్బందిని, సూపర్వైజర్ల ను నియమించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో 241మంది ఎన్యుమరేటర్స్, 47 మంది సూపర్వైజర్లు నియమించిడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై పాడి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఇంచార్జ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై రూపొందించిన నియమావళి పుస్తకాలు, ట్రావెలింగ్ కిట్లు, గోడపత్రికను ఇంచార్జ్ కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా. వి.గోపీచంద్ ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నున్నలో స్కూల్ గేమ్స్ సైక్లింగ్

**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జీ ఎఫ్ ఐ) అంతర్ జిల్లా స్థాయి అండర్ 14, 17, 19 బాలుర, బాలికల సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు జాతీయ రహదారిపై నున్న నుంచి అంబాపురం వరకు జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలు స్కూల్ గేమ్స్ ఎన్టీఆర్ జిల్లా పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## పూరీజగన్నాథ్, రామ్ పోతినేని పవర్ఫుల్ మాస్ ఎంటర్టైనర్ 'డబుల్‌ఇస్మార్ట్',

### ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




**అమరావతి, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్‌ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్‌ప్రీమియర్‌గా అందిస్తోంది. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపంతో డబుల్ ఇస్మార్ట్, ఈ ఆదివారం(అక్టోబర్ 27న) సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుంది. అతను గ్లియోమా నిర్ధారణ అయిన తర్వాత మరణం నుండి తప్పించుకోవడానికి ఆరాటపడతాడు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుంది. ఆ అన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్ బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగుతుంది, ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్‌ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ ఆదివారం మీరు తప్పకుండా చూడండి.

### 1,80,098 మంది బాధితులకు

## రూ.296.82 కోట్లు జమ

- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని.. 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో రూ. 296.82 కోట్లు నేరుగా ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సెప్టెంబర్‌లో సంభవించిన వరదలతో జిల్లాలో 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలు ఇబ్బందిపడ్డారని.. బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నష్ట గణన చేపట్టి, బాధితుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమచేసినట్లు తెలిపారు. ఇళ్లు, ఎంఎస్ఎంఈ, వాహనాలు, వ్యవసాయం, పశుసంవర్థక, మత్స్య, చేనేత, ఉద్యానవన తదితరాల నష్టాలకు సంబంధించి శుక్రవారం నాటికి 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో డీబీటీ ద్వారా రూ. 296.82 కోట్లు జమచేసినట్లు వివరించారు. లబ్ధిదారుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని.. ఆపై అదనంగా ప్రజల నుంచి కలెక్టరేట్‌లో స్వీకరించిన దరఖాస్తులను పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో నమోదుచేసి, పరిశీలించినట్లు తెలిపారు. ఇలా నమోదుచేసిన 2,954 దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించి, అర్హులైన బాధితులకు సంబంధించి ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతాల్లో సాయం జమచేసినట్లు వెల్లడించారు. 256 దరఖాస్తులకు సంబంధించిన డేటా అందుబాటులో లేనందున, నగదు జమకాలేదని.. వీటి వివరాలను కూడా తీసుకొని, సాయాన్ని జమచేయడం జరుగుతుందని నిధి మీనా వివరించారు. సాయం అందకుండా ఏ ఒక్క బాధిత కుటుంబం మిగిలిపోకూడదనే గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో జిల్లా అధికార యంత్రాంగం కృషిచేసి, సాయం అందించినట్లు తెలిపారు.

## సక్రమంగా సరుకులు పంపిణీ చేయండి

- రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ది. 17.10.2023 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ కార్యాలయము నందు సమీక్షా సమావేశం రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ప్రజా పంపిణి వ్యవస్థ, మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ (అంగనవాడి), మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థుల వసతులు మరియూ ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాల అమలు తీరును మరియూ లోటు పాట్లను గురించి ఆయా శాఖ అధికారులతో చర్చించినారు. ఈ కార్యక్రమములో రాష్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందేలాగా చూడాలని, అంగనవాడి సెంటర్లలో గర్భిణి స్త్రీలు / బాలింతలు / పిల్లలుకు ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనం, గుడ్లు, వై. స్. ఆర్. సంపూర్ణ పోషణ కిట్, బలామృతం సక్రమంగా పంపిణి చేయాలని అధికారులకు సూచించినారు. అలాగే పాఠశాలలో, సంక్షేమ హాస్టళ్ళలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం, గుడ్లు, చిక్కిలు అందించాలని తెలిపినారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం కింద గర్భిణి స్త్రీలకు మొదటి కాన్పుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 5,000/- లతో పాటు అదనం గా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాతం వారికి ఇచ్చే రూ. 1,000/- మరియూ పట్టణ ప్రాంత ప్రజలకు ఇచ్చే రూ. 600 /- సక్రమం గా అందిచాలని తెలిపినారు మరియు రెండో కానుపు ఆడబిడ్డలయిన్ చో రూ. 5,000/- లను కూడా అందేటట్లు చూడాలని తెలిపినారు. మరియు గౌరవ చైర్మన్ శ్రీ. చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ

1. MDU Operatorలు వారి MDU Autoలో సరుకులు ధరలు పటిక బోర్డు పెట్టడం లేదని బోర్డు పెట్టేలా చూడాలని సివిల్ సప్లైస్ అధికారులకు తెలిపినారు మరియు తూకం కాటలు రిపేరులు ఉంటున్నాయి. అవి అన్నీ రిపేర్లు చేయించాలా చూడాలని సివిల్ సప్లైస్ అధికారులకు తెలిపినారు.
2. అంగన్ వాడీ సెంటర్లలో గడువు అయిపోయినా కందిపప్పు మరియు ఆయిల్ ప్యాకెట్లు ఉండడాన్ని గుర్తించినామని గడువులో వాటిని వినియోగించుకోవాలని WD & CW Dept అధికారులకు తెలిపినారు.
3. గోదాముల నుండి పంపిణీ చేసే కందిపప్పు మరియు ఆయిల్ ప్యాకెట్లు 4 or 5 నెలలు గడువు ఉండేలాగా సరఫరా చేయాలని సివిల్ సప్లైస్ గోదాము అధికారులకు తెలిపినారు. గౌరవ సభ్యులు గంజిమాల దేవి మాట్లాడుతూ తెనాలి ఏరియాలో అక్షయ పాత్ర వారు సరఫరా చేస్తున్న భోజనం సరిగా లేదని ఈ విషయములో తగుచర్య తీసుకొనవలసినదిగా తెలిపినారు.

పై పథకాలకు సంభందించి ఎటువంటి లోటు పాట్లు ఉన్న సవరించడం, సంబందిత అధికారులను అప్రమత్తం చేయటం, తప్పులు ఎక్కువగా ఉన్నచో సుమోటోగా తీసుకోని కేసులు పెట్టడం, జరిమానాలు విదించడం, అవకతవకలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా సంబందిత శాఖల ఉన్నత అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆహార కమీషన్ చైర్మన్ హెచ్చరించినారు.

ఈ కార్యక్రమములో గౌరవ రాష్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి గారితో పాటు మరియు కమిషన్ సభ్యులు అయిన లక్ష్మి రెడ్డి ఇడేల మరియూ జి.దేవి ఉప సంచాలకులు పి. సురేష్ మరియూ వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక -1914
గుంటూరు జిల్లాకు విలేకరులు కావలెను
గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, ప్రత్తిపాడు, మంగళగిరి అన్ని నియోజకవర్గ, మండలాలకు విలేకరులు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
CELL NEMBER : 8639287624, 9849998069
EMAIL : ANDHRAPATRIKADAILY@GMAIL.COM

# అతడే ఒక సైన్యం..!

## జిల్లా విద్యాశాఖలో అతనే కీలకం
## అతను చెప్పిందే వేదం. గీసిందే గీత
## ఇకనైనా పద్ధతి మారుతుందా?



**మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ;** విద్యా రాజ్యంలో మకుటం లేని మహారాజు ఆ , ఏ, డి. అతను చెప్పిందే వేదం. అతను గీసిందే గీత. దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వరు ! అన్న చందంగా అతని అనుగ్రహం లేనిదే ఏ ఫైలు కదలదని వినికిడి.జిల్లా విద్యాశాఖ అధికారి తన కార్యాలయం మీద పట్టు, అజమాయిషి, సిబ్బంది పనితీరు పై పూర్తి అవగాహన కల్గి ఉండాలి. అలా లేకపోతే ఏ. డి.దే ఇష్టారాజ్యం అవుతుందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.గుమస్తా గిరి నుండి గెజిటెడ్ అధికారి వరకు ఆ అధికారి సింహభాగం కృష్ణా జిల్లాలోనే పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు వేరే జిల్లాలలో పనిచేసినా,అదీ నామ మాత్రమే. కృష్ణాజిల్లా అంటే భోగభాగ్యాలతో నిండిన జిల్లా అని ప్రతీతి. అందుకే ఈ జిల్లా అంటే ఆయనకు మక్కువ అని ఉపాధ్యాయులు అనుకుంటున్నారు. సర్వీసులో అగ్ర భాగం ఈ జిల్లాలోనే నిర్వహించడం ఆయనకే చెల్లింది. ప్రభుత్వాలు మారినా వారి పరపతి మాత్రం తగ్గలేదు.

**నూతన డి ఈ ఓ కార్యాలయ ప్రక్షాళన చేస్తారా?**

గతంలో డీ ఈ వో లుగా పనిచేసిన వాళ్లలో సుదర్శన్ రావు లాంటి కొందరు అధికారులు తమదైన శైలిలో కార్యాలయ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి భళా అనిపించుకున్నారు.నేడో, రేపో, కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారిగా నెల్లూరు జిల్లా నుండి బదిలీపై పీ వీ జే రామారావు విచ్చేస్తున్నారు. వారు డీ ఈ వో గా బాధ్యతలు చేపట్టే నాటికి కార్యాలయంలో అనేక సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్నాయి. వీరు కార్యాలయంలో పట్టు సాధించడానికి కనీసం పది, పదిహేను రోజులు సమయం పడుతుంది. ఈలోపు ఎవరెవరు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు? ఎవరెవరు అంతా తామై వ్యవహరిస్తున్నారు? అనే విషయాలపై సమగ్ర అవగాహన కలిగి చాకచక్యంగా వ్యవహరిస్తే డిఇఓ కార్యాలయ ప్రక్షాళన జరిగి తీరుతుంది. నూతనంగా విచ్చేసే డి ఈ ఓ పాలనలో కొత్త సంస్కరణలకు తెర తీయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**గాడి తప్పిన పరిపాలన :**

కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరిపాలన గాడి తప్పిందని విమర్శలు గుప్పు మంటున్నాయి. దీనికి ప్రధాన కారణం జిల్లా ముఖ్య కేంద్రంలో సంబంధిత అధికారులు లేకపోవడమే. రాబోయే డీఈఓ అయినా కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలోనే మఖాం పెడతారని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటిదాకా పనిచేసిన డీఈవో విజయవాడ నుండి మచిలీపట్నం లోని తన కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లారనే విమర్శలు ఎదుర్కొన్నారు. అంటే వారానికి రెండుసార్లు డీఈఓ కార్యాలయానికి రావడం వల్ల పరిపాలన మొత్తం ఏ. డి. 1 చేతిలో కి వెళ్లిపోయింది. ఇక అప్పటినుండి నేనే నెంబర్ వన్ అనే రీతిలో ఆయన పరిపాలన సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ. డి. 1 కూడా విజయవాడ నుండి ప్రతిరోజు డీఈఓ కార్యాలయానికి రావడం గమనార్హం. ప్రతిరోజూ వచ్చినా మమ అన్నట్లుగా మధ్యాహ్నం 11:30 తర్వాత వారు వచ్చి, సాయంత్రం అవ్వగానే కార్యాలయ పనులన్నీ చక్కబెట్టుకుని వెళ్తారని వినికిడి.

**నూతన డిఇఓ అయినా కార్యాలయ ప్రక్షాళన చేస్తారా?**

సంవత్సరాల తరబడి పాఠశాలలకు వెళ్లకుండా, డీఈవో కార్యాలయంలో ఫారిన్ సర్వీస్, డేప్యుటేషన్లు అనే రకరకాల పేర్లతో కొంతమంది ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయం, ఉపవిద్యా శాఖ అధికారి కార్యాలయం, సమగ్ర శిక్ష తదితర కార్యాలయములలో అనధికారికంగా కొనసాగుతున్నారని భోగాట్టా. మొట్టమొదటగా అనధికార డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీసులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని బడిబాట పట్టించాలని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా బోధన కుంటుపడుతోందని ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. డీఈఓ వరం ఇచ్చినా, ఏ డి వరం పొంది తీరాలి, అనే పద్ధతికి స్వస్తి పలకాలని ఉపాధ్యాయులు అంటున్నారు.ఏ డి గా కొనసాగుతున్న అధికారి ఇదే డి ఈ ఓ కార్యాలయంలో గుమస్తా నుండి ఏడి వరకు ఎదిగారు. అంతవరకు బాగానే ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో వీరు పక్క జిల్లాకు బదిలీపై వెళ్లినా సంవత్సరం తిరిగే నాటికి మళ్ళీ కృష్ణాజిల్లా డి ఈ ఓ కార్యాలయంలో ఏ.డి. గా కొలువు తీరడం విడ్డూరంగా ఉందని ఉపాధ్యాయులు గుసగుసలాడుతున్నారు. వివిధ హోదాల్లో ఇక్కడే పనిచేసిన వ్యక్తిని గెజిటెడ్ అధికారిగా (ఏ. డి.) మళ్లీ ఇక్కడే నియమించకూడదని ఉపాధ్యాయ వర్గాలు అంటున్నాయి. దానివల్ల పరిపాలన పట్టు తప్పి యావత్ పాలన ఏ.డి.చేతి లోకి వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. తద్వారా డి. ఈ.ఓ కార్యాలయంలో కోటరీ వ్యవస్థ నడుస్తుందని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తన మనుషులను కోటరీగా ఏర్పాటు చేసుకున్న ఏ డి ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు, సర్వీస్ మేటర్లు, సస్పెన్షన్లు ఎత్తివేయడం, మెడికల్ బిల్లులు, పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడం, రెన్యువల్ చేయడం లో తెర వెనుక తనదైన శైలిలో చక్రం తిప్పుతారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. డీఈవో దగ్గరుండి పరిశీలించాల్సిన అంశాలలో వీరిదే ఆధిపత్యం ఎక్కువైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత డీఈవో మానిటరింగ్ సరిగ్గా లేకపోవడం వల్ల, కార్యాలయంలో పరిపాలన గాడి తప్పిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం ఒక్క ఏ.డి ఇద్దరు సూపరింటెండెంట్ లతో మాత్రమే డి ఇ ఓ కార్యాలయ కార్యకలాపాలు వారి కనుసన్నల్లోనే నడుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.దానికి తోడు వీరు కూడా సంవత్సరాల తరబడి ఇదే కార్యాలయంలో బదిలీ లేకుండా పనిచేస్తుండడం వల్ల పాలన గాడి తప్పిందని అనుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇలాంటి అధికారుల తీరుతె న్నులు మారడం లేదని, ఎక్కడ తాళం అక్కడ! ఎక్కడ భజన అక్కడ చేసే వాళ్ళకే సునాయాసంగా పనులు జరిగిపోతున్నాయని వాపోతున్నారు.ఏ.డి 2 గా మరో అధికారి ఉన్నా, వారి విధులు నామ మాత్రమే అని చెప్పవచ్చు. వీరికి ప్రాధాన్యత కలిగిన ఏ విధమైన పనులు కల్పించడం లేదని వినికిడి.సిటిజన్ చార్ట్ ప్రకారం డి ఈ ఓ కార్యాలయానికి వచ్చిన అన్ని రకాల ఫైల్స్ కార్యాలయం నుండి పరిష్కరించి 15 రోజుల్లోపు సంబంధిత అప్పీలుదారులకు తిరిగి పంపాలి. డీఈఓ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ అమలుపరచడం లేదని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఏ. డి. 1 అనుమతి లేనిదే ఏ ఫైలు కదలదని, దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వడం లేదని ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారుసర్వం తానై డీఈఓ ను మించి ఏడి వ్యవహరించడం అనేక విమర్శలకు తావిస్తోంది. ఇకనుండయినా నూతన డిఇఓ ఆధిపత్య పద్ధతికి వీడ్కోలు పలుకుతారని, తన దైన శైలిలో పాలన గాడిలో పెడతారని ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తోంది.సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న డీఈఓ కార్యాలయాన్ని నూతనంగా విచ్చేస్తున్న డి ఈ ఓ పూర్తి ప్రక్షాళన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మరి ఆ దిశగా నూతన డిఇఓ పి.వి.జే. రామారావు కృషి చేస్తారని, పరిపాలనలో నూతన సంస్కరణలు తీసుకువస్తారని డీఈఓ కార్యాలయ ప్రక్షాళన చేసి, దశ, దిశ, మారుస్తారని ఆశిద్దాం..!

## ఫినోలెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరకుల పంపిణీ




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** వరద బాధితులకు ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముకుల్ మాధవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. శుక్రవారం స్థానిక 45వ డివిజన్ బాలాజీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ వరద బాధితులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిత్యవసర సరుకులను అందజేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. దీపావళి సందర్భంగా వరద బాధిత ప్రాంతాల ప్రజలు ఆనందంగా పండుగ చేసుకునేందుకు వీలుగా 17 రకాల సరుకులను స్వీట్లతో సహా ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమానికి 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫినోలెక్స్ ఏపీ తెలంగాణ హెడ్ సంకా శ్రీహరిరావు, ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ దీపావళికి వరద ప్రాంతాల ప్రజలు సైతం సంతోషంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ నిత్యవసర సరుకులు 1000 మందికి అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బి. టి. రమేష్, సెక్రటరీ వెంకటయ్య, ఉపాధ్యక్షులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ పిలుపు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు చిట్టినగర్ సెంటర్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని శుక్రవారం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు. తెలుగుదేశం సభ్యత నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవాలని తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రమణ విజ్ఞప్తి చేశారు. పండుగ వాతావరణం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించేం దుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే చిట్టినగర్ సెంటర్ వద్ద ఉన్న తమ కార్యాలయం ప్రాంతాన్ని పసుపు జెండాలతో అలంకరించడం జరిగిందన్నారు. తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొవాలని కోరారు. తాగా కోడలి అలంకరణ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, పిళ్లా వెంకన్న , రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత సుధాకర్‌బాబుకు సత్కారం



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ ఎస్సి విభాగం నకు నూతన చైర్మన్ గా నియమితులైన మాజీ శాసన సభ్యులు టి జే ఆర్ సుధాకర్ బాబుని తాడేపల్లి వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసిన వైసీపీ నాయకులు ఆయనను శాలువా బొకేలతో సన్మానించడం జరిగింది. సుధాకర్ బాబు నియామకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ లను బలోపేతం చేసి పార్టీకి నూతన ఉత్తేజం చేస్తారని తెలియ జేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ల మీద అనేక దాడులు జరుగుతున్నాయని, వాటిని ఎదుర్కొని సంఘటితంగా ముందుకు వెళతామని తెలియచేయడం జరిగింది. వైసీపీ ఎస్సీ విభాగం ఛైర్మన్‌గా సుధాకర్ బాబుని నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ఎస్సీ విభాగం చైర్మన్ బుదాల శ్రీనివాసరావు, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ కమిటి అధ్యక్షుడు రవి చంద్ర, వైసీపీ నాయకులు పొదిలి చంటిబాబు, లేళ్ల లాజర్, మేళం చిన్న తదితరులు పాల్గొన్నారు.

## వన్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ట్రాఫిక్ ఇబ్బం దుల పరిష్కార దిశలో భాగంగా వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు ఉత్తర్వుల మేరకు వన్ ట్రాఫిక్ సిఐ ఏ ఉమామహేశ్వరరా వు తన సిబ్బందితో, కాలేశ్వరరావు మార్కెట్, గద్ద బొమ్మ, తదితర ప్రాంతాల్లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రహదారిని ఆక్రమించి ఉన్న వ్యాపార సముదాయాలను, చిన్నచిన్న తోపుడు బండ్లు, రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలుపుదల చేస్తున్న ఆటోలను క్రమబద్ధ రించారు. ఇలా రోడ్డుపై వ్యాపార సముదాయాలను పెట్టడం వల్ల రోడ్డుపై వెళ్ళు వాహనదారులకు, నడకదారిలో వెళ్లే ప్రజలకు కలిగే ఇబ్బందులను సంబంధిత వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ ఈ డ్రైవ్ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఎస్సైలు రాజేంద్ర , ఆనంద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ట్యాంగో కానిస్టేబుల్ మాలిక్, రాంప్రసాదు పాల్గొన్నారు.

## కైకలూరు నియోజకవర్గంలో 129 రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**కైకలూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** కైకలూరు నియోజవర్గం కైకలూరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ వారి ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారం 129 రోజుకు చేరింది. అన్నదాతగా చిగురుకోట వాస్తవ్యులు బొండ పాటి శ్రీమన్నారాయణ, అరుణ, బి. వంశీ వారి సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పూలా రామచంద్ర రావు (రాజి), కైకలూరు నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ ) పుప్పాల సూర్యప్రకాష్ బొక్క వెంకటరావు, అద్దంకి రమేష్ రాజు ,ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైల్వే లైనుకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**అమరావతి రైల్వే లైను మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం అయ్యేలా కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులకు ప్రజల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు.**




**మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్,బిజెపి సీనియర్ నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, బిజెపి నాయకుడు, విన్నకోట సుబ్బారావు లు శు క్రవారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపుతూ మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం అయ్యేలా కృషిచేసిన ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలందరి తరపున పత్రికాముఖంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. గత వైసీపీ పాలకుల నిర్వాకం వల్ల అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల మన మచిలీపట్నం కూడా ఎంతో వెనుక పడేటట్లు గత వైసిపి పాలకులు చేశారని మండిపడ్డారు. గత వైసిపి పాలకులు అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయడంతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని, అందులో భాగంగానే దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పేద ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు.

## అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుపై బూరగడ్డ అభినందనలు



**మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియ చేయడం శుభపరిణామం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2,245 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు . రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్టురాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుందన్నారు . వాణిజ్యపరంగా, వ్యాపారపరంగా, కూడా ఈ రైలు మార్గం ఖచ్చితంగా రాష్ట్రాభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోందన్నారు.. మచిలీపట్నం కృష్ణపట్నం, కాకినాడ పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసంధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుందన్నారు.ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు .పర్యావరణహితంగా, 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మితమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించడం అంటే 25 లక్షల చెట్లు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19 లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభించడం గొప్ప విషయమన్నారు.. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునాతన పరిజ్ఞానంతో రైల్వే లైన్ నిర్మాణం కాబోతుందన్నారు.. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయోజనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియచేస్తున్నానని వేద వ్యాస్ తెలిపారు.

## అవార్డుల రారాజు డాక్టర్ కొల్లూరు చిన్న



**పెడన అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ;** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్), కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) అతి తక్కువ కాలం 23 నెలలు వ్యవధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో గుర్తింపు పొందిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలచే సేవా రంగంలో 9 జాతీయ అవార్డులు, రెండు గౌరవ డాక్టరేట్ అవార్డ్స్ సాధించి రికార్డు సృష్టించారు డా. కొల్లూరి చిన్నా. గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు పలు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో నిర్వహించారు. డా. కొల్లూరి చిన్నా అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు భారతదేశంలో ప్రఖ్యాతగాంచిన ప్రముఖుల పేర్లు మీద అవార్డులను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కి చెందిన ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు "మహాత్మా గాంధీ" జాతీయ సేవా పురస్కారం, "జీవిత సాఫల్య" పురస్కారం జాతీయ అవార్డు, తెలంగాణ "నంది" జాతీయ అవార్డు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వారు "సేవా భూషణ్" జాతీయ అవార్డు ను అందుకున్నారు డా కొల్లూరి. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాల్లో బి ఆర్ "అంబేద్కర్" జాతీయ అవార్డు "మదర్ తెరిసా" జాతీయ అవార్డు "అల్లూరి సీతారామరాజు" జాతీయ అవార్డు అమరజీవి "పొట్టి శ్రీరాములు" జాతీయ అవార్డు ప్రతిభ క్రీడా సాంస్కృతిక ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఇచ్చిన భారతదేశ మాజీ రాష్ట్రపతి "ఏ పీ జే అబ్దుల్ కలాం" జాతీయ అవార్డుతో మొత్తం 9 జాతీయ అవార్డులను అందుకున్నారు డా. కొల్లూరి చిన్నా. తమిళనాడు రాష్ట్రం యూనివర్సల్ డెవలప్మెంట్ కౌన్సిల్ అండర్ నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే ఎంపిక కాబడి ఏషియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు అందించిన గౌరవ డాక్టరేట్ తో పాటు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ (యూఎస్ఏ) వారు అందజేసిన గౌరవ డాక్టరేట్ అవార్డ్ తో మొత్తం రెండు గౌరవ డాక్టరేట్ అవార్డ్స్ సాధించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఒకే "ఒక్కడు" గా డా. కొల్లూరి చిన్నా ఉండడం విశేషం. కీర్తిశేషులు కొల్లూరి రాధాకృష్ణమూర్తి, రాజరాజేశ్వరి దంపతుల ద్వితీయ కుమారుడైన డా. కొల్లూరి చిన్నా ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. డా. కొల్లూరి చిన్నా అందించిన సేవలు సాధించిన విజయాలు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులు ఎంతో గర్వించదగ్గ విషయం డా. కొల్లూరి ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని ఆశిద్దాం.

## ఆంధ్రప్రదేశ్ ""రుణాంధ్రప్రదేశ్ "గా మారానుందా?



**ఎ. కొండూరు అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ;** హరితాంధ్ర,స్వర్ణాంధ్ర, అని కలలు కన్న చంద్రబాబు 2024లో అధికారం చేపట్టిరుణాంధ్ర ప్రదేశ్.గా మారుస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ ఆరోపించారు.మోడీ పాలనలో పబ్లిక్ రంగాన్ని కారుచౌకగా కార్పోరేట్లకు ఎర్ర తివాచీలు పరిచి అప్పగించగా ఎన్ డి ఏ భాగస్వామిగా చంద్రబాబు ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయటానికి అభివృద్ధి పేరు చెప్పి కట్టపెట్టే ప్రయత్నాలను చేస్తున్నారని దీన్ని అడ్డుకోవాలని హరినాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకి కీలక పాత్ర పోషిస్తున్న చంద్రబాబు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు చేయించుకోలేకపోయారన్నారు. విజన్ 20 47 పేరుతోవరల్డ్ బ్యాంక్ అప్పుల కోసం వెంపర్లాడుతున్నారని హరినాథ్ ఎద్దేవా చేశారు.

## ప్రెస్ క్లబ్‌ను స్వాధీనం చేసుకొని,

# అందరీ ప్రెస్ క్లబ్‌గా మార్చండి

- రాష్ట్ర సమాచార శాఖ మంత్రికి "ప్రెస్ క్లబ్ అందరిది"సాధన
- జే. ఏ. సి.వినతి
- ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టులు అందరూ ఉంటారు కదా..?
- అందులో సంఘాల ప్రమేయం ఏమిటి తెలుసుకుంటా...! మంత్రి సారథి



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ఏపీయూడబ్ల్యూజే కబంధహస్తాలలో చిక్కుకున్న విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ కప్ గా మార్చవలసిందిగా జర్నలిస్ట్ సంఘాల జేఏసీ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థ సారథి కి వినతి పత్రం అందజేశారు. విజయవాడ లో దాదాపు 2000 కు పైగా అక్రిడేటెడ్ మరియు వర్కింగ్ జర్నలిస్టు లు ఉంటే ఏపీయూడబ్ల్యూజే కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రెస్ క్లబ్ కు వారికి ఇష్టం ఉన్న వ్యక్తులతో 120 మందినీ ఏపీయూడబ్ల్యూజే సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపిస్తూ ప్రస్తుతము ఉన్న కార్యవర్గం ఎన్నికైనన్నారు. వారు చూపించే 120 మంది సభ్యులలో పక్క ఉన్న గుంటూరు జిల్లా, ఎక్కడో ఉన్న కర్నూలు జిల్లా వారికి కూడా సభ్యత్వం ఇవ్వటం పట్ల వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆ 120 మెంబర్ షిప్ లలో అనేక పెద్ద పత్రికలకు, అనేక ప్రముఖ ఛానల్ లకు, విజయవాడలో ఉన్న చిన్న, మీడియం పత్రికలకు కనీసం ఒక్క మెంబర్షిప్ కూడా ఇవ్వలేదనీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సభ్యత్వాలు ఇవ్వక పోవటమే కాక ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని ఏపీయూడబ్ల్యూజే పేరు మీద నాయకులు తీనివేయటమే కాక, వివిధ ప్రభుత్వ శాఖలకు కోట్లల్లో ప్రెస్ క్లబ్ పేరుమీద బకాయి పడ్డారాన్నారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రెస్ క్లబ్ మాదే అనేందుకు "ఏపీయూడబ్ల్యూఏ" ఏ రకమైన ఆధారాలు చూపించలేకపోయారని గత సంవత్సరమే కలెక్టర్ కు సబ్ కలెక్టర్ నివేదిక ఇచ్చారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖలకు బకాయి పడ్డ సొమ్మును ప్రెస్ క్లబ్ మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం నుంచి తక్షణ వసూలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రెస్ క్లబ్ ను కాళి చేయమని ఏపీయూడబ్ల్యూజే నాయకులకు నోటీసులు జారీ చేశారని, ఆ మేరకు ప్రెస్ క్లబ్ ను కాళీ చేపించి, తక్షణమే ప్రభుత్వం అధికారులు, జర్నలిస్టులతో కమిటీ వేయాలన్నారు. అది "అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు" ఆ కమిటీతో సభ్యత్వాలు సేకరించి "ప్రెస్ క్లబ్"విజయవాడ మీడియో మిత్రులందరి "ప్రెస్ క్లబ్" గా మార్చాలని వారు మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రెస్ క్లబ్ అంటే అందరిది కదా..?" అందులో యూనియన్ ల ప్రమేయం ఏమిటో తెలుసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వీర్ల శ్రీ రామ్ యాదవ్,కుర్మా ప్రసాద్ బాబు,చందన మధు,కోటేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జేఏసీ నాయకులు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్ శుక్లా ను సెక్రటేరియట్లో కలిసి విజయవాడలో ఉన్న "ప్రెస్ క్లబ్"విజయవాడలో ఉన్న మీడియా మిత్రులందరీ ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ం



## వరద బాధితులందరికీ

# న్యాయం చేయాలి

### పశ్చిమ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** బుడమేరు వరద బాధితులు అందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. శుక్రవారం భవానిపురంలోని పశ్చిమ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టినా ప్రభుత్వం వరద బాధితులకు న్యాయం చేయకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. పశ్చిమ లోని కబేల ,ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు, భవానిపురం ప్రియదర్శిని కాలనీ, రాజరాజేశ్వరి పేట తదితర ప్రాంతాలు వరద వలన తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో కుటుంబానికి దాదాపు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని అన్నారు. అయినా సరే వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవడం జరిగిందన్నారు. ఇప్పటికన్నా రాష్ట్ర ప్రభుత్వం బాధితులు అందరికీ న్యాయం జరిగేలా చూడాలని, వారికి తగిన రీతిలో ఆర్థిక సహాయం అందించాలని బాబూరావు డిమాండ్ చేశారు. బాధితులు అందరికీ న్యాయం చేయాలని కోరుతూ పశ్చిమ తహసిల్దార్ ఇంతియాజ్ పాషా కు వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, సిపిఎం నాయకులు గాదె ఆదిలక్ష్మి, బి రమణ రావు, ఎం కొండారెడ్డి ,ఈవి నారాయణ ,ఎన్ సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు, కే సూరిబాబు, అప్పలరాజు, కుండనాల శేషు మణి, విక్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల చట్టం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌తో

## ఉపాధ్యాయ సంఘాల సమావేశం: ఆప్టా



**మంగళగిరి, అమరావతి అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ ల కు శాశ్వత చట్టం చేయాలనే తలపుతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వారి అధ్యక్షతన ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాల నేతలతో విద్యా భవన్ మంగళగిరి లో జరిగింది .ఈ సమావేశానికి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ రామ రాజు గారితో పాటు ఎస్ సి ఇ ఆర్ టి డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (అడ్మిన్) పార్వతి, ఎ పి ఆర్ ఈ ఐ సెక్రటరీ నరసింహారావు, పాఠ్య పుస్తకాలముద్రణ డైరెక్టర్ రవీంద్రనాద్ రెడ్డి, కె జి బి వి సెక్రటరీ మధుసూదనరావు,సమగ్ర శిక్ష రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ డైరెక్టర్ సుబ్బారెడ్డి,ప్రభుత్వం పక్షాన పాల్గొని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్ లు ఏవిధంగా జరపాలని దీనికోసం ఒక ప్రత్యేక చట్టాన్ని చేయడానికై ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘ నాయకుల అభిప్రాయాలను సంఘాల వారీగా అడిగి తెలుసుకుని మంచి చెడులను చర్చించారు, అన్ని సంఘాల అభిప్రాయాలను లిఖితపూర్వకముగా తీసుకొని అన్నిటిని క్రోడీకరించి ఒక డ్రాఫ్ట్ తయారుచేసి మరలా చర్చించి దానికి చట్టబద్ధత కల్పిస్తామని కమిషనర్ వారు తెలియజేశారు, ఈ సమావేశానికి ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు హాజరై ప్రాథమిక ఉపాధ్యాయుల పక్షాన వారి అభిప్రాయాలను తెలియజేశారు. ప్రతి సంవత్సరం మే నెలలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు తప్పనిసరిగా చేయాలని తదనంతరం ఉన్న ఖాళీలకు డీఎస్సీ ప్రకటించాలని కోరారు గత ఆరు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి డిఎస్సి నిర్వహించినందున కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడు డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఇంకో ఐదు సంవత్సరాల వయోపరిమితిని కల్పించాలని ఆప్టా అధ్యక్షుడు గణపతి రావు కోరారు. గత కొంతకాలంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు ఏ విధమైన ప్రమోషన్లు లేనందున తక్షణమే వారికి బదిలీలు ప్రమోషన్లను కల్పించాలని కమిషనర్ వారికి ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు గారు విన్నవించారు ఈ సమావేశానికి యుటిఎఫ్ ,ఎస్ టి యు ,పి ఆర్ టి యు, ఏపీటీఎఫ్ 1938, ఏపీటీఎఫ్ 257, హెచ్ఎం అసోసియేషన్ ,ఆపస్, వైఎస్ వైఎస్సార్టిఎఫ్ సంఘాల నాయకులు పాల్గొని బదిలీలు ప్రమోషన్ల పై వారి వారి అభిప్రాయాలను తెలియజేసి లిఖితపూర్వకంగా అందజేశారు . వచ్చే శుక్రవారం విద్యా శాఖ లో వున్న కోర్టు కేసు ల విషయం పై సంఘాల తో చర్చ వుంటుందని కమిషనర్ విజయరామరాజు తెలియజేశారు.

## ఆసన, ప్రాణాయామ, ధ్యానం పరిచయ కార్యక్రమం విజయవంతం

**అమలాపురం, రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడలో వైద్య విద్యార్థులకు నిర్వహించిన ప్రస్థానసాధన (ఆసన, ప్రాణాయామ, ధ్యానం) పరిచయ కార్యక్రమం విజయవంతం**





**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి అనుగ్రహ ఆశీస్సులతో, స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ వారిచే, అమలాపురం, కోనసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రాంగణంలో ఈ నెల 22, 23 తేదీలలో, మరియు కాకినాడ, రంగరాయ మెడికల్ కాలేజ్ లో 23 24 తేదీలలో నిర్వహించుకున్న 'ప్రస్థాన సాధన' పరిచయ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. సుమారు 400 మంది వైద్య విద్యార్థులకు 'ఆసన ప్రాణాయామ ధ్యాన' ప్రాముఖ్యత పై అవగాహనను కలిగించారు. ఆనంద్ ఆచార్య ప్రిన్సిపాల్ కిమ్స్, అమలాపురం, మరియు Dr DSVL నరసింహం ప్రిన్సిపాల్, రంగరాయ మెడికల్ కాలేజ్ కాకినాడ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులపై, మంచి ప్రభావం చూపిస్తాయని అన్నారు. వారి భవిష్యత్‌కు ఉపకరించేలా ఉన్నాయాన్నారు. కార్యక్రమ పర్యవేక్షకులు రేఖ,భాగ్యలక్ష్మి, రాజేశ్వరి ఇలాంటి మంచి కార్యక్రమాలు మళ్లీ నిర్వహించాలని కోరారు.స్ఫూర్తి కుటుంబం, జోనల్ కోర్డినేటర్,ఆర్ ఎన్ ఎ నాయుడు, కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులు, మాధవరపు వీర రాఘన రాము, ట్రస్టీ, వలురౌతు షణ్ముఖ రావు, యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ ప్రభాకర్, ప్రగతి, ప్రశాంతి, మోహన్, మాధవ్, సంతోష్, గీత, శ్వేత, రాజేశ్వరి, నాజీయా ఫరా తదితరులు పాల్గొన్నారు.



## సేవలకు ప్రతీకగా

# శ్రీవారి దేవాలయం

**శ్రీ శ్రీ శ్రీ కృష్ణదేవరాయలు తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం నందు నాయి బ్రాహ్మణులకు (మంగళ్ళు) అపూర్వ గౌరవం కల్పించిన మహా వ్యక్తి నేటి ఆంధ్ర భోజ్యుడు నారా చంద్రబాబునాయుడు**

(మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం)



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచ దేశాలందు కీర్తి గడుస్తూ, కోట్లాదిమంది భక్తుల ఆదరణ పొందిన, గొప్ప ధార్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ కృష్ణదేవరాయలు తర్వాత గుర్తించి, నాయిబ్రాహ్మణులకు అపూర్వ గౌరవం పాలకమండలి నందు స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి నేటి ఆంధ్ర భోజ్యుడు నారా చంద్రబాబు నాయుడుని అన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న నాయి బ్రాహ్మణులు అంతా నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతాభివందనములు తెలిపారు అన్నారు. శ్రీశ్రీశ్రీ కృష్ణదేవరాయల వంశీకుల పాలన 16వ శతాబ్దం నుండి తిరుమల కు విచ్చేయు శ్రీవారి భక్తులకు తీయుచున్న మంగళి కుల వంశస్థులకు తిరుమల తిరుపతి దేవస్థానం నందు వారి సేవలకు ప్రతీకగా శ్రీవారి దేవాలయం నందు ఉత్సవ, ఉభయ కైంకర్యాలు చేసుకొనుటకు తో పాటు శ్రీవారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పురవీధుల్లో ఊరేగు శ్రీ స్వామి వారి మహారదంపై బంగారు చత్రము (గొడుగు) అదృష్టంచబడు మహా గొప్ప అవకాశములను శాసనముల ద్వారా లభించి అట్టి కార్యక్రమములు, గౌరవములు నేటి తిరుమల తిరుపతి దేవస్థానంలో నాయిబ్రాహ్మణుల కు కొనసాగుతున్నాయి అన్నారు.తిరిగి ఈ రోజున తిరుపతి దేవస్థానం పాలకమండలి నందు సమాజ సేవకులైన నాయి బ్రాహ్మణులకు గౌరవ స్థానం కల్పించి గౌరవించిన ఘనత నేటి ఆంధ్ర భోజ్యుడు చంద్రబాబు గారికే దక్కిందన్నారు. గత జగన్ రెడ్డి పాలనలో బీసీలను దగా చేసిన ద్రోహి జగన్ రెడ్డి అని, 2019 ఎన్నికల సమయమున తన అధికారం కోసం బీసీ కులాలకు అరచేతిలో వైకుంఠం చూపించి, వాగ్దానాలు చేసి, అధికారం చేతికి రాగానే, అధికార మదంతో బీసీలను పూర్తిగా విస్మరించి, బీసీ కుల వృత్తుల వారికి ఆర్థిక సౌలభ్యం కోసం 2014 తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పరిచిన ఆర్థిక ఫెడరేషన్లను, కార్పొరేషన్ లను పూర్తిగా విస్మరించి, వాటిని నామమాత్రంగా ఉంచి, బీసీలకు అందవలసిన ఆర్థిక వసతులను పూర్తిగా నిలవరింపజేసిన అవినీతి చక్రవర్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. దేవాలయాల్లో క్షురకులుగా పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగాలుగా చేస్తానని వాగ్దానం చేసి, అది వాగ్దానంగానే మిగిల్చిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి అన్నారు. జగన్ రెడ్డి పాలన లో ఏ ఒక్క బీసీ కులవృత్తులను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. బీసీ నాయకులకు మాత్రం అధికార హోదా లేని పదవులు కట్టబెట్టి, అధికార హోదా, ఆర్థిక వసతులు కలిగిన పదవులన్నీ సలహాదారులతో సహా తమ సామాజిక వర్గానికే పెద్దపీట వేసి అందల మెక్కించారని, బీసీలను మాత్రం ఉక్కు పాదాలతో అణిచివేశాడు అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ కష్టాన్ని బహిరంగంగా చెప్పుకునే అవకాశం ఇవ్వని రాక్షసుడు జగన్ రెడ్డి అన్నారు.బీసీలకు చట్టసభల్లో ప్రవేశానికి 33% రిజర్వేషన్లు కల్పించాలనే తపనతో, కేంద్రానికి సిఫారసు చేసి, వారి మనుగడకు చక్కని మార్గాలు కల్పిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని, కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న జగన్ రెడ్డికి ప్రజాపాలన పట్ల కనీస అవగాహన లేని మూరుడిగా మిగిలాడన్నారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉప్పిడి రాము, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ సభ్యులు సగరపు అప్పారావు, ఎన్టీఆర్ జిల్లా నాయి బ్రాహ్మణ సాధికారిక కన్వీనర్ సూరవరపు నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాయిన శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల జీవనోపాధికి హస్త కళలు దోహదం చేస్తాయి

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**చిన్నాపురం( బందరు మండలం) అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** గ్రామీణ ప్రజల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు హస్త కళలు దోహదం చేస్తాయని, వాటర్ హయసింత్(గుర్రపు డెక్క) కళ పర్యావరణానికి అనుకూలమైనదని, ఈ కళను ఆసక్తిగా నేర్చుకుని మీ పొరుగు గ్రామాల మహిళలకు నేర్పించాలని, తద్వారా మీ జీవనోపాదులు మెరుగుపరచు కోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శిక్షణ పొందే మహిళలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేపాక్షి హస్త కళలు సహకారంతో వాటర్ హయసింత్(గుర్రపు డెక్క) కళలో గ్రామీణ మహిళలకు నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శుక్రవారం బందరు మండలం చిన్నాపురం గ్రామంలో ఎస్టి కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన కొత్తలో ఈ ప్రాంతంలో గుర్రపుడెక్క, కిక్కీసా, తూటికాడ వంటి వాటితో కాలువలు డ్రైనేజీలు నిండిపోయి, నీటి ప్రవాహానికి అవరోధంగా మారి, రైతులకు ఇబ్బందికరంగా మారిందని, దీనిని తొలగించుటకు కోట్లాది రూపాయల వ్యయం చేయవలసిన పరిస్థితులలో, దీనిని ఏ విధంగా వినియోగించవచ్చు ఆలోచించి, నిపుణులతో చర్చించి, కళాకృతుల తయారీలో వినియోగించవచ్చని తెలుసుకుని, ఆ దిశగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత ప్లాస్టిక్ యుగంలో పర్యావరణానికి హానికరం కాని ఎకో ఫ్రెండ్లీగా, ఈ ప్రాంతంలో విరివిగా లభించే గుర్రపుడెక్క వినియోగించి కళాకృతులు తయారు చేయడంలో లేపాక్షి సహకారంతో మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న మహిళలు వారి పొరుగు గ్రామాలు పొరుగు ప్రాంతాల మహిళలకు నేర్పించగలిగే విధంగా ఉండాలని, వారి జీవనోపాదులు మెరుగుపరుచుకోవాలని సూచించారు. మహిళలు తయారుచేసిన కళాకృతులకు లేపాక్షి ఎంపోరియం ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. పెద్ద పెద్ద పరిశ్రమలు కూడా చిన్న చిన్న శిక్షణలతోనే ప్రారంభమవుతాయన్నారు గుజరాత్లో అమూల్ మహిళల సహకారంతోనే దేశవ్యాప్తం అయింది అన్నారు. మహిళలు కలిసికట్టుగా ఐకమత్యంగా బృందాలుగా ఏర్పడి శ్రద్ధతో నేర్చుకోవాలని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.లేపాక్షి హస్తకళల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. విశ్వ శిక్షణ కార్యక్రమం గురించి వివరిస్తూ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కే సునీత, లేపాక్షి ఎండి బాలసుబ్రహ్మణ్యంరెడ్డిల ఆదేశాల మేరకు వాటర్ హయసింత్ క్రాఫ్ట్ ను ప్రోత్సహించడానికి 2 బ్యాచ్ లలో 20 మంది చొప్పున 40 మంది కళాకారులకు(మహిళలకు) 4 నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఒక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హ్యాండీక్రాఫ్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ కేంద్రం సహాయ సంచాలకులు అపర్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా దొరికే వృధాగా పారవేసే గుర్రపుడెక్క వినియోగించి బుట్టలు, బ్యాగ్స్ వంటి హస్తకళలు కళాకృతులు తయారీకి లేపాక్షి సహకారంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హస్తకళల పైలెట్ ప్రాజెక్టుగా చిన్నాపురంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. ఈ ప్రాంత మహిళలు ఉపాధి కోసం ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లో పనిచేయడానికి ఎంతో దూరం వెళుతున్నారని, వీరికి స్థానికంగా హస్తకళలలో శిక్షణ ఇవ్వడం ద్వారా స్థానికంగానే వారి ఉపాధి మెరుగుపడుతుందన్నారు. ఇందుకోసం కళ భవనం నిర్మిస్తే బాగుంటుందని సూచించారు.చిన్నాపురం సర్పంచ్ గోపాలరావు స్థానిక కమ్యూనిటీ హాల్ అనుబంధంగా డైనింగ్ హాల్ కోసం వినియోగించుకోవడానికి షెడ్ నిర్మించుటకు నిధులు కేటాయించాలని, కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.అస్సాం రాష్ట్రానికి చెందిన జాతీయ పురస్కార గ్రహీత మిస్ రీటా దాస్ శిక్షకురాలిగా వారి బృందం సభ్యులు పంకజ్ దేఖ, విపుల్ కులేటి తదితరులతో మహిళలకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం ఆర్ వెంకట్రావు, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి సాయి ప్రసాద్, లేపాక్షి హస్త కళల మేనేజర్ సురేష్, తాసిల్దారు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వినూత్న మరియు భవిష్యత్తు నైపుణ్యాలపై సీడ్ యాప్ సంస్థలో వర్క్‌షాప్

యువతకు వినూత్న మరియు భవిష్యత్తు నైపుణ్యాలపై సీడ్ యాప్ సంస్థలో వర్క్‌షాప్




**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** పరిశ్రమతో రాష్ట్ర యువతను మమేకం చేసే లక్ష్యంతో వారికి శిక్షణ అందించి మెరుగైన ఉపాధితో మంచి జీవితాలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడ్ యాప్ సంస్థ) కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఎనిమిది సెక్టార్ల వారితో ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని సీడ్ యాప్ కార్యాలయంలో శుక్రవారం యువతకు శిక్షణ, ఉపాధి పై వర్క్ షాపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడ్ యాప్ సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, నైపుణ్యం కల్గిన యువతను అందించేందుకు సీడ్ యాప్ సన్నద్ధంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన అత్యాధునిక ఆరు విధానాల రూపకల్పనలో సీడ్ యాప్ ఉందన్నారు.. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వారికి స్కిల్ యువతను అందిస్తామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రస్తుతం మరియు భవిష్యత్ లో పరిశ్రమల డిమాండ్లకు అవసరమైన వారి కోసం నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి ఇది సరైన సమయమన్నారు. సీడ్ యాప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కె. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుండి వివిధ నైపుణ్యాభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో సీడ్ యాప్ సంస్థ విజయవంతమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వ చొరవ తో 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ' అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, లెదర్, ఫర్నీచర్ - ఫిట్టింగ్స్, ఫుడ్ ఇండస్ట్రీ, కెపాసిటీ - స్కిల్ ఇనిషియేటివ్, రత్నాలు -ఆభరణాలు, హస్తకళలు, గృహ కార్మికులు, వికలాంగులు మరియు క్రీడల కు సంబంధించిన అధికారులతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాపులో వివిధ రంగాల్లో శిక్షణా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రాలుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడం కోసం వివరణాత్మక చర్చలు కూడా జరిగాయి. శిక్షణ మరియు నాలెడ్జ్ పార్టనర్‌షిప్ సహకారం కోసం సీడ్ యాప్ లెదర్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ మరియు ఫర్నీచర్ - ఫిట్టింగ్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌తో ఒక అవగాహన ఒప్పందం జరిగింది.. ఈ వర్క్ షాపులో సీడ్ యాప్ సంస్థ సిబ్బంది మరియు డీడీయూజీకేవై ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

# దీపావళి దుకాణాల ఏర్పాటుకు నిబంధనలు తప్పనిసరి

- నిబంధనలు పక్కాగా పాటించాలి
- బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి
- విక్రయ దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలి
- మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు
- కాలుష్య, శబ్దరహిత గ్రీన్ దీపావళి నిర్వహించుకోవాలి
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు(నూజివీడు) అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** దీపావళి పండుగరోజున ఎటువంటి ప్రమాధాలు జరుగకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బాణాసంచా దుకాణాల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనలు, అంశాలపై సంబంధిత అధికారులు, జిల్లాలోని ఆర్డివోలు, తహశీల్దార్లు, తదితరులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సహాలతో దీపావళి పండుగ నిర్వహించుకునేలా సంబంధిత శాఖలు మంచి సమన్వయంతో పనిచేయాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ప్రభుత్వం జారీచేసిన విధి విధానాలకు అనుగుణంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. టపాసుల విక్రయ దుకాణాదారులు సురక్షాపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాదారులతో తీసుకోవల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాలు, నిల్వచేసే గోడౌన్లు , విక్రయించే దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. పోలీస్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల నిబంధనలు, జాగ్రత్తలను విధిగా పాటించాలన్నారు. బాణాసంచా సామాగ్రి తయారీ, నిల్వకేంద్రాలు నివాసాలకు నిర్ధేశించిన దూరంలో ఉండాలని పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు జరిగితే చేపట్టాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం మాక్ డ్రిల్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జన నివాసాలకు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకుదూరంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్నినిరోధిక సిలిండర్లు, బక్కెట్లలో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో దుకాణాలు ఏర్పాటుచేసే మైదానంతోపాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుచేసే చోటా, రెండు ప్రవేశ మార్గాలు ఉండేలా చూడాలన్నారు. దుకాణాల మధ్య 3 మీటర్ల దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ తీగెలు షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవడంపాటు దుకాణాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. పాత లైసెన్సులు చూపించి కొనసాగించే అవకాశం ఉన్నందున తాత్కాలిక బాణాసంచా దుకాణాలకు సంబంధించిన అనుమతులను సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు. బాణాసంచా వినియోగం, వాటివల్ల సంభవించే ప్రమాదాలపై జిల్లాలోని కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించేందకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పండుగ ముందురోజు, పండుగరోజు,తదుపరి రోజు కు కలిసి మూడు రోజులకు తాత్కాలిక దుకాణాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు బాణాసంచా వినియోగం నిషిద్ధమని స్పష్టం చేశారు. బాణాసంచా వినియోగంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదన్నారు. బాణాసంచా కాల్చేటప్పుడు ప్రమాదాలు సంభవించి గాయాలు, ప్రమాదాలకు గురైన వారికి తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మిగిలిన సంబంధిత వైద్యులను, మందులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. దుకాణాలు ఏర్పాటుచేసిన చోట అవసరమైన ఫైర్ ఇంజన్లు, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా మందుగుండు సామాగ్రి తయారుచేసినా, నిల్వచేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సకాలంలో తాత్కాలిక బాణాసంచా దుకాణాలకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. మందుగుండు సామాగ్రి సరఫరాచేసే శివకాశీ తదితర ప్రాంతాల నుంచి ఆన్ లైన్ పార్సిల్స్ వచ్చే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలు నియంత్రించేందుకు అన్ని పార్శిల్ అఫీసును తనిఖీ చేయాలన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద అనువైన పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫైర్ ఆఫీసరు సిహెచ్ రత్నబాబు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిఎస్ డిఓ బి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# 27న ఎన్.ఎస్.ఎం. పబ్లిక్ స్కూల్‌లో ' కెరీర్ ఫెయిర్



**విజయవాడ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) :** ఎన్.ఎస్.ఎం. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన పటమటలోని పాఠశాల ప్రాంగణంనందు ' కెరీర్ ఫెయిర్ ' ను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఉన్నత విద్యావకాశాల కోస అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎక్కడ ఎలా చదవాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈఅంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్ఎస్ఎం ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన విశ్వవిద్యాలమాల్లో అందించనున్న కోర్సుల వివరాలను తెలియచేసేందుకు ఈకెరీర్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నా మని తెలిపారు. మన దేశంలోని టాప్ విశ్వవిద్యాలయాలు, విదేశీ వర్సిటీల నుండి కూడా ప్రతినిధులు వచ్చి వారి విద్యా సంస్థల్లో అనుసరిస్తున్న కోర్సులు వాటి వివరాలు, స్కాలర్‌షిప్స్ ఉపాధి అవకాశాలు గురించి తెలియచేస్తారన్నారు. కెరీర్ ఫెయిర్ పటమటలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ నందు ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. 10 నుండి 12 తరగతుల విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో వచ్చి ఉన్నత విద్యావకాశాలు వివిధ విశ్వవిద్యాలయాల్లో అందిస్తున్న కోర్సులు గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్,మెడిసిన్ మాత్రమే కాకుండా ప్రపంచ విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అనుసరిస్తున్న కోర్సుల గురించి ఈకెరీర్‌ఫెయిర్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈకెరీర్ ఫెయిర్‌లో దేశంలోని ప్రముఖ 36 విశ్వవిద్యాలయాల నుండి ప్రతినిధులు పాల్గొని తమ విద్యా సంస్థల్లో అనుసరిస్తున్న కోర్సులు, ఉపాధి అవకాశాలు గురించి తెలియచేస్తారన్నారు. ఎన్.ఎస్.ఎం. ఓల్డ్ స్టూడెంట్స్అసోసియేషన్ పాలు సామాజిక , సేవా కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా కెరీర్ ఫెయిర్‌ను కూడా నిర్వహస్తున్నామని తెలిపారు.

# మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ఇసుక ర్యాంప్‌లను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల





**రాజమహేంద్రవరం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** ప్రకృతి సహజ సిద్ధమైన ఇసుకను ఉచితంగా వినియోగదారులకి అందుబాటులో ఉంచుతామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని ఎమ్మెల్యే బత్తుల మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో కలిసి ఇసుక ర్యాంప్ లను ఎమ్మెల్యే బత్తుల పరిశీలించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ వారం రోజుల్లో ఓపెన్ రిచ్ లను అందుబాటులోకి తీసుకువస్తాం అని 30 నుంచి 40 వేల కోట్లు ఇసుకపై అక్రమ ఆదాయాన్ని గత ప్రభుత్వం సమకూర్చుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తో కలిసి తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలం వాడపల్లి మరియు ఔరంగాబాద్ ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు ఉచిత ఇసుక అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారు మాట్లాడుతూ.. బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు పై చర్చించడం జరిగిందని... త్వరితగతిన వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేసారు... అలాగే ప్రకృతి సహజ సిద్ధమైన ఇసుకను ఉచితంగా వినియోగదారులకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతామని... రానున్న వారం రోజుల్లో ఓపెన్ రీచ్ లను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని... గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారంగా ఇసుక దోపిడీ చేసి వేల కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడిందని తెలియజేసారు..30 నుంచి 40 వేల కోట్లు రూపాయలు ఇసుకపై అక్రమ ఆదాయాన్ని గత ప్రభుత్వం సమకూర్చుకుందని మండిపడ్డారు.. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల పై ఇసుకను ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని మరొక్కసారి తెలియజేసారు.. అలాగే బోట్స్ మ్యాన్ సొసైటి లకు పెండింగ్ బిల్లులను చెల్లింపులు త్వరలోనే జరుపుతామని ఈ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు..





## భక్తుల సౌకర్యార్థం
# ప్రత్యేక బస్సు

గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**నూజివీడు:అక్టోబరు,25(ఆంధ్రపత్రిక) :** భక్తుల సౌకర్యార్థం నూజివీడు ఆర్టీసి బస్ స్టాండు నుండి ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం వరకు కొత్త సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ ను గురువారం రాత్రి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన త్రిపురంతకంలో గల త్రిపురంతక దేవీ అమ్మవారు మరియు ఏక శిలా విగ్రహమైన శివలింగం ప్రసిద్ధి చెందిన దేవాలయాలని వాటి దర్శనార్థం నూజివీడు నియోజకవర్గం నుండి అనేక మంది భక్తులు వెళుతుంటారని వారి సౌకర్యార్థం నూజివీడు నుండి నేరుగా 223 కిలో మీటర్ల గల ఎర్రగొండపాలెం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభించడంఆనందదాయకమన్నారు.ఈ సర్వీస్ ను ప్రయాణికులు ,భక్తులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ప్రతీ రోజు ఉదయం 5:30,గంటలకు నూజివీడు నుండి బయలు దేరి రాత్రి 7 గంటలకు ఎర్రగొండపాలెం చేరుతుందన్నారు. ఈ బస్ నూజివీడు నుండి గుంటూరు, వినుకొండ, మీదుగా ఎర్రగొండపాలెం చేరుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూజివీడు నుండి 8 కొత్త బస్ సర్వీసులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు .హైదరాబాద్ కు ఆరు, బెంగుళూరు రెండు బస్సులు మరియు నూజివీడు నుండి విజయవాడ నాన్ స్టాఫ్ ఒకబస్, ఆగిరిపల్లి నుండి హైదరాబాద్ కి ఒక బస్, నూజివీడు నుండి రామనక్క పేట కు ఒక బస్ ను ప్రజల సౌకర్యార్థం ప్రారంభించమన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజల అవసరాలకు ప్రజల యొక్క అర్జీ మేరకు మరిన్ని కొత్త బస్ లు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ పవన్‌కుమార్ ,పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ,ఆర్టీసి,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## సిన్సియర్ పోలీసుల
# సంక్షేమానికి పెద్దపీట



**నూజివీడు అక్టోబర్ 25(ఆంధ్రప్రత్రిక) :** పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యలపై శుక్రవారం పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించినారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హెూమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీ కి తెలియ చేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి యొక్క సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తామని, పోలీస్ సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తమన్నారు విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

## నూతన రేకుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని)



**కలిదిండి, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** ఆలయాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కలిదిండి మార్కెట్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని )అన్నారు. కలిదిండి మండలం వెంకటాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత వలభేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించే రేకుల షెడ్డు నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని )సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, గుడిపాటి శ్రీ రామకృష్ణ, ఏడుకొండలు, మారగాని కృష్ణ, కోలా శ్రీకాంత్, దాసరి బెనర్జీ, పేరం వెంకన్న, కురెళ్ళ శ్రీనివాసరావు, వెంకటాపురం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములవాడ రామకృష్ణ, పేటేటి సత్యనారాయణ,ఇంటి సుధాకర్ రావు,కరేటి వెంకటకృష్ణారావు, పరసా వెంకన్నబాబు, కట్టా నాగబాబు, దేశి నాగబాబు, పెరుమాళ్ళ శ్రీనివాసరావు,ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ, దేవాదాలయ సిబ్బందిపూడి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్




**బంటుమిల్లి అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** వార్షిక తనిఖీల్లో భాగంగా బంటుమిల్లి పోలీస్ స్టేషన్ ను బందర్ డిఎస్పి అబ్దుల్ సుభాన్ శుక్రవారం నాడు సందర్శించారు. రికార్డులు, కేసులు నమోదు, క్రైమ్ రేటు వివరాలను ఎస్సై గణేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు వారికి సలహాలు సూచనలు ఇచ్చామన్నారు. ప్రభుత్వమే పలు కూడళ్ళల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బందరు సబ్ డివిజనల్ పరిధిలో 316 అవసరమైన కేంద్రాలను గుర్తించి వాటిలో 80 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. బందరు డివిజన్ లో క్రైమ్ రేట్ తక్కువగా ఉన్నదని, పేకాట నిర్వహిస్తున్నారని వస్తున్న వార్తలు అవాస్తవమని, విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బంటుమిల్లి పెదన ప్రధాన కూడళ్లలో వన్ వే ట్రాఫిక్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో నేరస్తుల సమాచారం పూర్తిగా కొత్తగా రూపొందించిన యాప్ ద్వారా ఆన్లైన్లో ఉంచుతున్నామన్నారు. దొంగతనాలు లాంటివి జరిగినప్పుడు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, నేరస్తుల సమాచారం మొత్తం ఈ యాప్ ద్వారా ఇతర రాష్ట్రాల వారు కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వచ్చిన డిఎస్పి అబ్దుల్ సుభాన్ కు సాంప్రదాయ పద్ధతిలో గౌరవ వందనం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెదన సీఐ నాగేంద్రప్రసాద్, బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్, కానిస్టేబుల్,హెూమ్ గార్డ్స్, మహిళా పోలీసులు, పాల్గొన్నారు.

# వాస్తవాలు రాయాలి

(మొదటిపేజీ తరువాయి)

వాస్తవాలంటూ కీలక వివరాలను వెల్లడించారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. 'ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదా రోజురోజుకూ ముదురుతుంది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, అతడి చెల్లెలు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య ఆస్తుల పంపకంపై బహిరంగ యుద్ధం జరుగుతుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు వాస్తవాలను గ్రహించాలంటూ మూడు పేజీల లేఖను శుక్రవారం విడుదల చేశారు. జగన్ ఏదైనా నమ్మించగలడంటూ లేఖను ప్రారంభించిన ఆమె వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్న కాలం నుంచి నేటి వరకు జరిగిన ఆస్తుల విషయంలో జరిగిన అంశాలను ఆమె ప్రస్తావించారు. రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని, వాటికి జగన్‌మోహన్‌రెడ్డి సొంతం కాదని, ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమేనని స్పష్టం చేశారు.

# చిత్ర పరిశ్రమకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. రాష్ట్రంలోని ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్తే మూడు నాలుగు రోజులు అక్కడే ఉండేలా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యం లో నిర్వహించిన టూరిజం ట్రావెల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుందని మంత్రి చెప్పారు. టికెట్ల ధరలు పెంచాలని అడుగుతున్నారని, తెలుగు సినిమాలకు తప్పకుండా సహకారం అందిస్తామని, అంతకంటే ముందు చిత్ర పరిశ్రమ విజయవాడకు తరలివస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని, అందుకే పీపీపీ విధానంపై దృష్టిపెడుతున్నామని తెలిపారు. అందరి సలహాలు తీసుకొని అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ తీసుకొస్తామని చెప్పారు. స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాల కింద రాష్ట్రానికి త్వరలో రూ.1000 కోట్లు కేటాయిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి దుర్గేశ్ చెప్పారు. రాష్ట్రంలో భారీ తీర ప్రాంతం ఉన్నా బ్లూ ఫాగ్ బీచ్ ఒక్కటే ఉందని అన్నారు. మిగిలిన బీచ్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. ఏపీలోని పర్యాటక ప్రాంతాలపై అందరూ కలసి ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో చిత్రీకరణ జరుగుతున్న ప్రాంతాల అసలైన పేర్లను సినిమాల్లో ప్రస్తావించాలన్నారు. అప్పుడే ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అల్లు అర్జున్ పిటిషన్‌పై విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

జరిపింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. నవంబరు 6న తగిన ఉత్తర్వులిస్తామని హైకోర్టు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయన్ను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై అప్పట్లో నంద్యాల రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉచిత సిలిండర్ పథకం..

(మొదటిపేజీ తరువాయి)

సిలిండర్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్‌కు అర్హత కలిగిన ఎల్పీజీ కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండాలని సూచించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి డబ్బు జమ అవు తుందని , పథకం అందకపోతే టోల్‌ఫ్రీ నెంబర్ 1967 ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈరోజే దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని వివరించారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ కంపెనీలకు రూ. 894 కోట్లను సీఎం చేతుల మీదుగా అందించబోతున్నామని వెల్లడించారు. రెండో సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు , ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడో సిలిండర్ కోసం బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్‌కార్డులు అందించబోతున్నామని, వాటి డిజైనింగ్ జరుగుతుందని తెలిపారు. కోటి 55 లక్షల కనెక్షన్‌లకు గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేస్తున్నామని, వీటిలో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కేవలం 9 లక్షల 65 వేల సిలిండర్లు వస్తున్నాయని తెలిపారు.

# కాలినడకన తిరుమల వెళ్తున్నారా..?



**తిరుపతి,అక్టోబరు 25(ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతీ రోజూ వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. శ్రీవారిని నడకమార్గంలో వెళ్లి దర్శించుకునే భక్తుల సంఖ్య కూడా పెద్ద సంఖ్యలో ఉంటుంది. అయితే గుండె సంబంధిత సమస్యలు, పలు అనారోగ్య సమస్యలు ఉన్న వారు నడకమార్గంలో వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలాంటి వారి కోసమే టిటిడి కీలక సూచనలు చేసింది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదు. ఊబకాయంతో బాధప డుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదు. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్నది.. కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. కనుక భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చు. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చు. తిరుమలలోని ఆశ్వినీ ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో నిరంతర వైద్య సదుపాయం పొందవచ్చు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరు పతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉంది. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు పై సూచనలను తప్పనిసరిగా పాటించాలని.. తమకు సహకరించాలని ఓ ప్రకటనలో టిటిడి విజ్ఞప్తి చేసింది.

# హైదరాబాద్ అభివృద్ధి జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగా లని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం ఆరోపించారు.

# వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో శుక్రవారం నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రజల జీవితాలను రక్షించడంతో ముడిపడి ఉన్నందున వైద్య నిపుణుల నిర్ణయాలను వెల్లడించడంలో విస్తృతమైన బాధ్యతలను కలిగి ఉన్నారని అన్నారు. 2047 నాటి వికసిత్ భారత్ కలను సాకారం చేయడంలో వైద్య నిపుణులు నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. ఆధునిక సాంకేతికత మానవుని జీవితాన్ని వేగంగా ప్రభావితం చేసే యుగంలో మనం ఉన్నామని, మారుమూల ప్రజల సంక్షేమం కోసం ఈ సాంకేతికతను వినియోగించాలని అన్నారు. ఎయిమ్స్ రాయపూర్ ఈ దిశగా తీవ్రంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. గడిచిన 10 ఏళ్లలో మెడికల్ కాలేజీలు, ఎయిమ్స్లో ఎంబిబిఎస్, పిజి సీట్లు పెరిగాయని అన్నారు.

# మోదీతో జర్మనీ ఛాన్స్‌లర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)



చర్చించనున్నారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్ధరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం.. స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్స్‌లర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

# దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**వాషింగ్టన్,అక్టోబర్ 25 :** అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్,హారిస్ మధ్య పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా**

**హైదరాబాద్,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరఫు న్యాయవాదులు. దీనిపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జులై 3న హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

**న్యూఢిల్లీ,అక్టోబర్ 25 :** భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం.. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి కొనసాగనుంది.

# ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలు ష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గిచడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. 'వాతావరణ మార్పు మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

# ఉచితంగా ఇసుక సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవోను విడుదల చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన కేబినేట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో, ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకను తీసుకువెళ్లేలా ఆదే శాల్లో పేర్కొంది. నిర్మాణ రంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు చేపట్టిన్నట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ అన్ శాండ్, డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌ను సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు, ఇసుక లభ్యం కాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరింగ్‌పై విధివిధానాలను మార్పులు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్, చెక్ పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నిర్మాణ రంగంతో ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా సినరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్ ,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. ఇసుక అక్రమంగా తరలి పోకుండా జీపీఎస్. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉచిత ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ విధానం అమలు చేస్తుంది.

# నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100 సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే, రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చించారు.

# నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

**న్యూయార్క్,అక్టోబర్ 25 :** అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ.840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరు కున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది.

# సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా ప నిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రక టించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

# ఒడిశాలో తీరం దాటిన దానా తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా- హబాలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాం తంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ ప్రక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులలో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.

# పశు సంపద మానవ మనుగడకు ఎంతో అవసరం

## తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** పశు సంపద ప్రాచీన కాలం నుండి మానవజాతి అభివృద్ధికి పశువులు ఎంతగానో ఉపయోగపడినాయని నేటి సమాజానికి కూడా పశు సంపద అవసరమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. శుక్రవారం 21వ పశుగణనా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించారు. నవంబర్1 నుండి 4 నెలలపాటు అనగా ఫిబ్రవరి 28న ముగిసే పశుగణనకు అందరూ సహకరించాలని గుంటూరు జిల్లాలోని 6,91,200 గృహాలను మరియు పశువులను పెంచే సంస్థలను ఎన్యుమరేటర్లు సందర్శిస్తారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. చివరిసారి 2019 సంవత్సరంలో 20వ పశుగణన జరిగినదని, గత వైసిపి పాలనలో మానవులకే కాక పశువుల కూడా అన్యాయం జరిగిందని, పశుగణన కూడా చేయలేని పరిస్థితులలో గత ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పశుగణన పోస్టర్లను, ఎన్యుమరేటర్లకు ఇచ్చే ట్రావలింగ్ కిట్ బ్యాగులను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పశుగణన కార్యక్రమాన్ని నిర్దిష్ట సమయంలో సంపూర్ణ డేటాతో పూర్తిచేయాలని ఎమ్మెల్యే నసీర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఒక ధైర్యం

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి




**కురిచేడు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉందంటే ఒక ధైర్యం, ఒక భరోసా మన పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆ భరోసా ఉంటుంది దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి LP రోడ్ లోని మేడం నివాసం వద్ద ఏర్పాటు చేసిన సదస్సు లో పాల్గొని ప్రశాంగించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్స్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 40 సంవత్సరాల క్రితం తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడేందుకు దేశ విదేశాలలో తెలుగువారికి సముచిత స్థానం కలుగజేసిన వ్యక్తి. ఆరు నెలల కాలంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి రాగలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి గా అన్ని వర్గాల ప్రజల కలయికగా ప్రజల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గుడ్డ ప్రతి పేదవానికి లభించాలన్న సంకల్పంతో విప్లవాత్మకమైన అనేక పథకాలను తీసుకువచ్చిన మహనీయుడు అన్న ఎన్టీఆర్. రూపాయి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సగం హక్కు ఇలా బీసీల పార్టీగా పేదల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది. ఎన్టీఆర్ తరువాత మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నాము. ఇప్పటికి 70 లక్షల సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ ఏ దేశంలో లేని విధంగా ప్రాంతీయ పార్టీ బలంగా క్యాడర్ పార్టీగా కార్యకర్తల పార్టీగా బలమైన పార్టీగా ఎదిగింది. ఈనెల 26న తిరిగి సభ్యత్వానికి శ్రీకారం చుట్టడం ఒక శుభ పరిణామం. ఆంధ్ర రాష్ట్రంలో మన తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షాలకు కలిపి ప్రజలు అధికారాన్ని ఇచ్చారు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతున్నా ఈ తరుణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవడం శుభ పరిణామం. అయితే ప్రతి కార్యకర్త చెల్లించిన రుసుము మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా మన యువ నేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారు. చనిపోయిన ప్రతి ఒక్కరికి గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ చెల్లించేవారు అయితే దానిని 5,00,000గా పెంచడం ఒక భరోసాగా చెప్పవచ్చు అంతేకాక మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు తక్షణ సహాయం కూడా అందిస్తున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పేద పిల్లలకు విద్యను అందించడం ఇలా సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ. అందుకే ప్రతి కార్యకర్త సభ్యత్వం యొక్క అవసరాన్ని గుర్తించి సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణ సభ్యత్వం గతంలో వలె వంద రూపాయలు మాత్రమేనని మరొక కొత్త విధానం ఏమిటంటే తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయలు సభ్యత్వాన్ని తీసుకునే సరికొత్త కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారు. ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని మన దర్శి నియోజకవర్గంలో కూడా గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో ప్రతి కార్యకర్త సభ్యత్వాన్ని తీసుకొని మన కూటమి ప్రభుత్వంలో కార్యకర్తల బలాన్ని నిరూపించాల్సిన అవసరం ఉంది. పార్టీకి పునాది కార్యకర్తలే ప్రభుత్వానికి కార్యకర్తలే బలం అందుకే ఆ బలాన్ని మన సభ్యత్వ రూపంలో చూయించాలి.

ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసు కోవాలి దర్శి నియోజకవర్గంలో దాదాపు గతం లో కంటే రెట్టింపు సభ్యత్వం చేయాలన్న లక్ష్యంతో నాయకులు పార్టీ పెద్దలు కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశలు కష్టపడాలని కోరుకుంటున్నాను. టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈ నెల 26న ప్రారంభమవుతుందని.. దీనిని విజయవంతం చేయాలన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తు న్నామన్నారు. గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరే కంగా ఓటేశారని.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చార న్నారు. కూటమి నేతలు నిర్లక్ష్యం వహించకుండా నిత్యం ప్రజల మధ్యకు వెళుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రమాద బీమాను వర్తింపజేయనున్నారు. CMFRF చెక్కుల పంపిణి చేసిన డా.గొట్టిపాటి లక్ష్మీ దర్శి నియోజకవర్గం లో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చవలం సీతారామయ్య : 2,00,000, పోకూరి నాగ పావని 35,538, భేతంశెట్టి శివ : 30,786 మొత్తం : 2,66,324 చెక్కులను చెక్కులను డా. గొట్టిపాటి లక్ష్మీ , నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 5మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్స్, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటనతో మహిళల ఆనంద హేళి

## ఎమ్మెల్యే గళ్ళ మాధవి అధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వము దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటనతో మహిళల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటన పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో తెలుగు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అది నెరవేర్చే క్రమంలో మరో ముందడుగు వేశారని, సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో నడుపుతున్న ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలవుతుందన్నారు. దీనిపట్ల మహిళల నుండే కాక ప్రజల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. దీన్ని చూసి తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి లాంటి వారు ఎన్ని విష ప్రచారాలు చేసిన ప్రజలందరూ తమవైపే ఉంటారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా తయారు చేసేందుకు ప్రభుత్వ మరియు అధికారులు కృషి చేస్తున్నామని, గడిచిన 5ఏళ్లలో ఈ రాష్ట్రం ఏమైపోయినదో రాష్ట్ర ప్రజలందరూ చూశారని, కానీ నేడు రాష్ట్రం అభివృద్ధి చూసి, జగన్ రెడ్డికి మతి భ్రమించినట్లు ఉన్నదని, ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తున్న జగన్ రెడ్డి గతం మరిచినట్టు ఉన్నాడు. జగన్ రెడ్డి పాలనలో రేపల్లెలో తన అక్కని వేధిస్తున్నారని అడ్డుకో బోయిన అమర్నాథ్ అనే బిసి గౌడ కులానికి చెందిన బాలుడి పై పెట్రోల్ పోసి కాల్చేస్తే ఆ విషయం మీద కూడా జగన్ కనీసం స్పందించకుండా నేడు ప్రతిదానికి ప్రభుత్వం మీద విషం చిమ్ముతున్నాడు అన్నారు. జగన్ రెడ్డి పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేల నుండి ప్రతి వైసిపి కార్యకర్త కూడా మహిళలను ఇష్టానుసారం బూతులు తిట్టిన ఎన్ని అఘాయిత్యాలు చేసిన వారిని కట్టడి చేయకుండా జగన్ రెడ్డి నేడు ముసలి కన్నీరు కారుస్తున్నార న్నారు. దళితులను తన రాజకీయ మనుగడ కోసం వాడుకునేవాడు జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల మీద దాడులు, హత్యలు, అత్యా చారాలు కల్పించలేదా అని ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఘాటుగా ప్రశ్నించారు. విజన్ ఉన్న నాయకుడు పాలన ఎలా ఉంటుంది అనేందుకు మొన్న విజయ వాడలో జరిగిన జాతీయ డ్రోన్ సమ్మిట్ సాక్ష్యమని, యావత్ దేశము మొత్తం అమరావతి వైపు చూసే విధంగా చంద్రబాబు చేశారన్నారు. కేంద్రం నుండి వేలాది కోట్లు అభివృద్ధి కోసం రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులు సాధించటమన్నారు. నీ దిక్కుమాలిన నీచ రాజకీయాల చూసే జగన్ రెడ్డిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని ప్రతిపక్ష నాయకుడు కూడా కాకుం డా, ఎమ్మెల్యే గానే కూర్చోబెట్టారన్న విషయం జగన్ రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే బాగుంటుంది అని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దాసరి జ్యోతి, డాక్టర్ కల్పన,నేపాక పద్మ, కార్పొరేటర్ శ్రీవల్లి, లాం నవమి,విజయలక్ష్మి, వకుల దేవి, మీనాక్షి, కరిమూన్, శోబారాణి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న దీపావళికి కానుకగా దీపం పథకంతో మహిళలకు వరం

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 31వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ లో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు దీపావళి కానుకగా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్న శుభ సందర్భంలో మహిళలతో కలిసి థాంక్యూ సీఎం సార్ అంటూ టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకొని మహిళలకు దీపావళి కానుకగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నారని అందుకు మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. ఈ పథకం అమలుకై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 2,684 కోట్ల రూపాయల రాష్ట్ర ప్రభుత్వం వీచేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈనెల 29 నుండి గ్యాస్ బుకింగ్ ప్రారంభం కానున్నాయని 31న ప్రతి ఇంటికి తొలి సిలిండర్ డెలివరీ కానుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళ లకు ఇచ్చిన గొప్ప వరం అని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండి మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిం దని ఈనెల 31న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచ నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, సజీల, ముప్పవరపు భారతి, వేముల జ్యోతి, మహిళా నాయకురాలు గుడిపల్లి వాణి, వజ్జా లక్ష్మి, ముప్వ శైలజ, చిట్టం సింధు, రహమత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంబరం ఉప్పొంగిన యువజన ఉత్సాహం కేరింతల మధ్య సంబరాలు








**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** యువత విద్యలో మాత్రమే కాదు కళా రంగంలోనూ తమకు ప్రావీణ్యం ఉందని నిరూపించేందుకు నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా నిలిచింది యువ దినోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. అబ్బురు పరిచే డాన్సులతో, విన్యాసాలతో మరోసారి విద్యార్థులకు కళాకారులుగా మారారు. స్కిట్, మైము ప్రదర్శనలు విద్యార్థులు ఎంతో కష్టపడి చేశారు. విచిత్ర వేషధారణలతో, ఆకట్టుకునే విన్యాసాలతో గత కాలాన్ని గుర్తుచేసే సాంప్రదాయ పద్ధతిలో స్కిట్ లు చేశారు. మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ వోకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), లైట్ ఓకల్ సోలో, గ్రూప్ సాంగ్స్, డిబేట్, క్విజ్ పోటీలు, ఫైనాన్స్ విభాగంలో కొల్లేజ్, క్లే మోడలింగ్, ఇన్స్టాలేషన్, మెహందీ పోటీలలో మం చి ప్రదర్శనలు చేశారు. యువజన ఉత్సవాల నిర్వహ ణను కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళి మోహన్, అడిషనల్ కోఆర్డినేటర్ ఆచార్య పి జాన్సన్ పర్యవేక్షిం చారు. మూడు రోజుల యువజన ఉత్సవాలు శనివా రంతో ముగుస్తాయని కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మురళి మోహన్ తెలిపారు. చివరి రోజు ఫోక్ ట్రైబల్ డాన్స్, స్కిట్స్ ఎల క్యూషన్ రంగోలి, కార్టూనింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు, విశిష్ట అతిథులుగా రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ప్రత్యేక అతిధులుగా బిగ్ బాస్ ఫేమ్, హీరో సయ్యద్ సోహె ల్ ర్యాన్,బిగ్ బాస్ ఫేమ్ శ్రీ సత్యలు పాల్గొంటారని మురళీ మోహన్ తెలిపారు.

# యాదవుల అభివృద్ధి అభ్యున్నతి లక్ష్యంగా 27వ తేదీ గుంటూరులో అఖిల భారత యాదవ మహాసభ



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** స్థానిక అరండల్ పేటలోని కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరి యాదవ్ మాట్లాడుతూ ఆదివారం 27వ తేదీ ఉదయం 10 గంటలకు వైన్స్ డీలర్ కళ్యాణ మండపం 2/4 అరండల్ పేట నందు అఖిల భారత యాదవ మహాసభ గుంటూరు జోనల్ సభ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ సభకు కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరవు తున్నారని గుంటూరు జోనల్ లో ఉన్న యాదవులను ఐక్యత పరిచి అభివృద్ధి పదంలో నడపడమే అఖిల భారత యాదవ మహాసభ ముఖ్య లక్ష్యమని అట్లనే విద్య ఉపాధి రాజకీయ అన్ని రంగాల్లో కూడా యాదవులను ముందుకు నడవాలని రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న యాదవులు రాజ్యాధికారంలో కూడా ప్రధాన భూమిక పోషించే విధంగా అఖిల భారత యాదవ మహాసభ చైతన్య పరుస్తుంది అని స్వాతంత్రంవచ్చి 75 సంవత్సరాలు దాటిన యాదవులకు అభివృద్ధి అగమ్య గోచరముగా ఉంది అని అందుకే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా రాష్ట్రములోని ఆరు జోనుల్లో 26 జిల్లాలు పర్యటించి యాదవ మహిళలను చైతన్య పరుస్తూ గుంటూరు జోనల్ అధ్యక్షురాలుగా ఈ సభను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు కావున నాలుగు జిల్లాల నుంచి యాదవులు యువకులు మహిళలు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు రాజకీయ ప్రముఖులు అందరు కలిసి వచ్చి ఈ సభను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను అని ఆమె తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆవుల వీర శేఖర్ యాదవ మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోంప్రకాష్ యాదవ్ అట్లానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ నాకు ఇచ్చిన పదవి కి పని చేస్తూ రాష్ట్రంలో ఉన్న యాదవ మిత్రు లకు అనంతపురం నుంచి ఇచ్చాపురం వరకు అన్ని అన్ని గ్రామాల్లో మండ లాల్లో జిల్లాల్లో నియోజకవర్గాల్లో ఎటువంటి అవసరమైన అందుబాటులో ఉండి అఖిల భారత యాదవ మహాసభ చెప్పిన విధంగా వారికి సపోర్టుగా ఉంటానని ఈ సభాముఖంగా తెలియజేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు తాడిపోయిన లక్ష్మీ ప్రసాద్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొల్లికొండ శంకర్రావు పొన్నూరు అధ్యక్షుడు ఆలా సాంబశివరావు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకురాలు చాముండేశ్వరి రాధాదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిని నింపిన "టెడ్-ఎక్స్ వివిఐటి



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** వివిఐటి విద్యార్థులచే నిర్వహించిన "టెడ్స్ వివిఐటి" విద్యార్థులలో స్ఫూర్తిని నింపి, ప్రేరణ కలిగించే విధంగా సాగింది. జీవితంలో సవాళ్లు ఎదురైనప్పుడు వాటిని అధిగమించి ఏవిధంగా ముందుకు సాగాలో తెలియజేస్తూ వక్తలు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన 9మంది వక్తలు వారి జీవితానుభవాలను తెలిపి, వారు అధిగమించన సవాళ్లను విద్యార్థులకు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పలు అంశాలపై అవగాహన కలిగించి క్లిష్టసమయాలలో సరైన మార్గాలు ఎన్నుకునే విధంగా విద్యార్థులలో ప్రేరణ కలిగించేందుకు కార్యక్రమం దోహదపడుతుందని వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా సినీ దర్శకుడు విద్యాధర్ కటిగ, లెంత్రా చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ వికాస్ మెథోక్, ప్రముఖ న్యూరో సర్జన్ డా. శివానంద్ రెడ్డి, శాంగ్ శంగ్ సీనియర్ స్టాఫ్ ఇంజనీర్ శౌఘత భట్టాచర్జీ, ఫారెన్సిక్ ప్రొఫెషనల్ త్రిషితా చటర్జీ, పర్యావరణవేత్త, ప్రొఫెసర్, డా. అజయ్ కాట్రగడ్డ, వివిఐటి విద్యార్థులు సువిధ, భరత్లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# కార్యకర్తలకు అండ అదే వైసీపీ అజెండా



**గుంటూరు, అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** కార్యకర్తలకు అన్ని విధాలుగా అండదండలు అందించడంతో పాటు వారి ప్రతి కష్టంలో తోడుగా నిలుస్తున్నట్లు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి తమ అధినేత వైయస్ జగన్ ఎలాగైతే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారో... తాము కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దాన్నే తమ ప్రధాన అజెండాగా మార్చుకున్నట్లు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గుంటూరు పర్యటనలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ బి మహేష్ చంద్ర వైద్యానికి అయిన ఖర్చు మొత్తాన్ని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తానే స్వయంగా భరించారు. చికిత్స అనంతరం గుంటూరు ఆదిత్య నగర్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మహేష్ చంద్రను శుక్రవారం సాయంత్రం పరామర్శించి ఆర్థిక సాయం కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా తమకు కార్యకర్తల సంక్షేమం చాలా ముఖ్యమని తెలిపారు. చాలా పార్టీలకు కేవలం ఎన్నికల సమయంలోనే కార్యకర్తలు గుర్తొస్తారనీ... తమ పార్టీ అందుకు పూర్తి విరుద్ధమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి నుంచి మాజీ ముఖ్యమంత్రి జగన్ వరకు పార్టీ కార్యకర్తల మంచి చెడులు చూసుకుంటూ ముందుకు సాగడమే తమకు తెలిసిన సిద్ధాంతమని చెప్పారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ఆదేశాల మేరకు తాము ఎప్పటికప్పుడు స్వయంగా కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి క్షేమ సమాచారాలు తెలుసుకోవడమే కాక వారికి అండగా నిలుస్తున్న విషయం అందరికి తెలిసిందేనని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు మల్లవరపు రవిరాజు అగ్గిపెట్టె రాజు, అంబేద్కర్, వంశీ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాస రావు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఇతర వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కఠిన చర్యలు తప్పవు

## సిఐ రామారావు హెచ్చరిక




**కురిచేడు , అక్టోబర్ 25( ఆంధ్ర పత్రిక ):** దర్శి సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్స్, రౌడీ యాక్టివిటీస్ కు పాల్పడే వారిపై పూర్తి స్థాయి నిఘా ఉంటుదని సిఐ రామారావు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ప్రజలను భయపెట్టడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించటం, పేకాట, కోడి పందేలు ఆడటంతో పాటు ఆడించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా వాటిని రౌడీ యాక్టివిటీస్ గా పరిగణిస్థామన్నారు. సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో గతంలో పేకాట ఆడిన వారిని, పేకాట ఆడించిన వారిని గుర్తించామని, వారి కదలికలపై పూర్తి నిఘా పెట్టామన్నారు. గ్రామాలలో నిత్యం మద్యం సేవించి పబ్లిక్ న్యూసెన్స్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు



**బంగారుపాళ్యం,అక్టోబర్ 25(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఎంపిడిఓ సమావేశ మందిరంలో శుక్రవారం మండల ఉత్పత్తి దారుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్,మండల టిడిపి అధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా ఎం.నేతాజి నాయుడు,ఉపాధ్యక్షులుగా రాజేందర్ నాయుడు, జీవరత్నం నాయుడు,ప్రధాన కార్యదర్శిగా లోకనాథ నాయుడు,ఉప కార్యదర్శిగా ప్రభాకర్,తిరుమల నాయుడు,ట్రెజరర్ గా నీరజాక్షులు, అన్బు, కమిటీ సభ్యులుగా గిరిధర్,వైస్రాయప్ప,సురేష్ రెడ్డి,రామచంద్రయ్య, ఉదయ్,సుబ్బయ్య,గీత లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,కొక ప్రకాష్ నాయుడు, జనార్దన్ గౌడ్,హేమచంద్ర నాయుడు, బుస్సా నాగరాజు గౌడ్,ఇంచార్జి ఎంపీడీవో శ్రీధర్,డి పి ఏమ్ రమణ,ఏ పి ఎం రవి,సీసీ సుధాకర్,సీసీ ఆశ,వివిధ శాఖల అధికారులు,రైతుమిత్ర దివ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి బాణసంచా విక్రయించే దుకాణాలకు అనుమతి తప్పనిసరి

## ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి- నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు



**బాపట్ల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసారు. విక్రయదారులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల యజమానులు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు సూచించడం జరిగింది.బాణాసంచా నిల్వచేసే గూడెం నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పని సరిగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలి. నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలి.ఆ ప్రదేశాలలో ప్రమాదం జరగడానికి అవకాశం వుండే సిగరెట్లు తాగడం వంటి చర్యలు చెయ్యరాదు.మండే స్వభావం వున్న పెట్రోల్, అగ్గి పెట్టెలు ఇతర వస్తువులు అనుమతించరాదు.విధులు నిర్వహించే సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన ఉండాలి.బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేసుకోవాలి. జనావాసాలకు, విద్యాసంస్థలకు, వైద్యశాలలకు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలి.బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందు బాటులో ఉంచుకోవాలి.జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా దీపావళి సామగ్రి తయారుచేసినా, నిల్వ చేసినా, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోడౌన్ లను సందర్శించి లైసెన్స్ లు తనిఖీ చేయాలన్నారు. భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని యడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100, 112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# మాతృ మరణాలు అరికట్టాలి




**బాపట్ల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** మాతృ మరణాలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మాతృ మరణాలపై సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. బాపట్ల జిల్లాలో మాతృ మరణాలు అరికట్టడానికి అధికారులంతా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. గత మూడు నెలలుగా ఏడు మాతృ మరణాలు నమోదు కావడంపై క్షుణ్ణంగా ఆరా తీశారు. మరణాలకు కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రక్తహీనత నివారణతోనే మాతృ మరణాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చన్నారు. మహిళలు గర్భిణీలు కాగానే దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

గర్భిణులకు రక్తహీనత ఉంటే ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాంటి వారికి ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్యం అందించడంలో లోపాలను సవరించుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ శేషబాబు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత నమోదు కార్యాచరణకు ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా పని చేయాలి



**తెనాలి, అక్టోబర్ 25(ఆంధ్రపత్రిక):** నియోజకవర్గంలో పార్టీ సభ్యత నమోదు కార్యాచరణకు ప్రతి ఒక్కరూ క్రియాసీలకంగా పని చేయాలని పార్టీ టిడిపి సీనియర్ నేత, ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ఆలపాటీ రాజేంద్రప్రసాద్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నాజర్ పేటలోని ఎన్.వి. ఆర్ కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో కొనసా గింది.పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ సమావేశానికి స్వాగతం పలకగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్ పార్టీ సభ్యత్వ కార్యాచరణ గురించి శ్రేణులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు గత కొద్దికాలంగా దూరంగా ఉండటం తనకు ఎంతో ఇబ్బంది కరంగా ఉందన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలను శిరసా వహిస్తూ తనకు కల్పించిన అవకాశానికి నూటికి నూరు శాతం న్యాయం చేసేందుకు అవిశ్రాంతంగా పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని కార్యకర్తలకు వివరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు ప్రక్రియ నవంబర్ ఆరో తేదీ వరకు మాత్రమే ఉంటుందని విషయాన్ని గమనించి పార్టీ శ్రేణులు ఓటర్ నమోదు ప్రక్రియను బాధ్యతతో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 20 వేల పైచిలుకు పట్టభద్రులు ఉండగా సగం మంది మాత్రమే ఓటరుగా నమోదు చేసుకున్నారని ,మిగతా వారి చేత ఓటర్ నమోదు ప్రక్రియలో భాగస్వాములు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలో 26 తేదీ నుండి ప్రారంభమయ్యే పార్టీ సభ్యత్వ నమోదును ఒక సవాలుగా తీసుకొని పనిచేయాలన్నారు. 99 రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను పార్టీ శ్రేణులకు ఆయన వివరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించిన టిడిపి అధినేత చంద్రబాబుకు, కూటమి పార్టీల నాయకులకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, నాయకులు వంగా సాంబి రెడ్డి, బి చిన్న కోటిరెడ్డి, కంచర్ల ఏడుకొండలు, ఖుద్దూస్, ఈదర వెంకట పూర్ణచంద్ ,తాడిబోయిన శ్రీనివాసరావు, కే కనక రాంబాబు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.5.50 కోట్ల విలువైన అక్రమ రవాణా విదేశీ సిగరెట్లు ధ్వంసం

## - కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి





**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తూ, సుంకం చెల్లించకుండా వేర్వేరు కేసుల్లో పట్టుబడిన 5.50 కోట్ల విలువ చేసే విదేశీ సిగరెట్లను ధ్వంసం చేసినట్లు ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు.గుంటూరు, విశాఖపట్నం లలో గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ లలో స్వాదీనం చేసుకొన్న సిగరెట్లను శుక్రవారం కాల్చి బూడిద చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ కాకినాడ, విజయవాడ,నెల్లూరు, తిరుపతి లలో తమ అధికారులు పట్టుకున్న 82,71,836 విదేశీ సిగరెట్ స్టిక్కులను స్వచ్ఛత హి సేవ 4.0 కార్యక్రమంలో భాగంగా నాశనం చేసినట్లు తెలిపారు. గుంటూరు జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో 73.71 లక్షల సిగరెట్ స్టిక్ లు, విశాఖ జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో 9 లక్షల సిగరెట్లు స్టిక్ లను ధ్వంసం చేసామన్నారు. అన్ని అనుమతులతో, పర్యావరణానికి హాని కలగకుండా కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. ధ్వంసం చేసిన వాటిలో పారిస్, డరమ్ బ్లాక్ వంటి వివిధ చౌకబారు బ్రాండ్ సిగరెట్లు ఉన్నాయన్నారు. కస్టమ్స్ చట్టం లోని నిబంధనలకు విరుద్ధంగా ఈ సిగరెట్లు భారత్ దేశంలోకి అక్రమంగా దిగుమతి చేయబడ్డాయన్నారు. ఈ స్మగుల్డ్ సిగరెట్లు మార్కెట్ లో విక్రయించడం చట్టరీత్యా నేరమని కమిషనర్ వెల్లడించారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే నాసిరకంతో కూడుకున్న ఇటువంటి సిగరెట్లు అక్రమ రవాణాపై చర్యలు చేపడతామన్నారు. ఇలాంటి పన్ను చెల్లించని ఎన్నో బ్రాండ్ల విదేశీ సిగరెట్లు పలు అక్రమ మార్గాలలో మన దేశంలోకి చొరబడుతున్నాయని, వీటిని ఎవరైనా విక్రయించినా, సరఫరా చేసినా భారీ పెనాల్టీ విధించటంతో పాటు, జైలుకు కూడా పంపిస్తామని ఆయన హెచ్చరించారు. సిగరెట్లు ధ్వంసం కార్యక్రమంలో డి.అర్.ఐ, డి.సి సాహస సూర్య, కస్టమ్స్ ఎ.సి అబ్దుల్ అజీమ్ కస్టమ్స్ సూపరింటెండెంట్లు కిషోర్, వివేక్, వేణుగోపాల్, నందిపాటి శ్రీనివాస్ చౌదరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**అద్దంకి, అక్టోబరు 25(ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ అంధత్వ నివారణ సంస్థ శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు ఈ శిబిరంలో ఆప్తమాలాజిస్ట్ ఉమాదేవి శంకర నేత్రాలయ ప్రతినిధి సైదులు సిబ్బంది పాల్గొని శిబిరమునకు వచ్చిన కంటి సమస్యలున్న 40 మందిని పరీక్షించి శుక్లము ఆపరేషన్ అవసరమైన 20 మందిని ప్రత్యేక వాహనములో పెదకా కాని శంకర నేత్రాలయమునకు తరలించారు గత నెలలో శుక్లము ఆపరేషన్ చేయించు కున్నవారికి కొత్త కళ్లజోళ్ళు అందచేశారు మన దేహంలో పంచేంద్రియానం నయనం ప్రధానం కావున కళ్ళను జాగ్రత్తగా సంరక్షించు కోవాలని డాక్టర్ దేవపాలన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, అళహరి హరిప్రసాద్ మలాది శ్రీనివాసరావు షేక్ మహమ్మద్ రఫీ సందిరెడ్డి శ్రీనివాసరావు డాక్టర్ ఉబ్బా దేవపాలన విద్వాన్ జ్యోతిచంద్రమౌళి కాకర్ల వెంకటేశ్వర్లు చామర్తి గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆధార్ తప్పక కలిగి ఉండాలి



**కర్లపాలెం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** ప్రజలు ఆధార్ తప్పక కలిగి ఉండాలని కర్లపాలెం ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరరావు అన్నారు.శుక్రవారం యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ , బీజేపీ మైనారిటీ మాజీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ కరీ ముల్లా కలసి మండలంలోని పాత నందాయపాలెం, ధమ్మన వారి పాలెంలోని ఆధార్ నమోదు కేంద్రాలలో నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆధార్ లేని ఎస్. టి, యానాధులకు , నాన్ అవలబుల్, సర్టిఫికెట్ ద్వారా బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు..తద్వారా సర్టిఫికెట్స్ లేని యానాదులకు ఎస్. టి లకు, ఎం.పీ.డీ.ఓ అద్దురి శ్రీనివాసరావు ఆధార్ సెంటర్స్ లో దగ్గర ఉండి ఆధార్ నమోదు చేయించారు.ప్రతి ఒక్కరికి ఆధార్ ముఖ్యం. ప్రభుత్వ పథకాలకు ఆధార్ అవసరం వుందన్నారు. కర్లపాలెం మండలంలోని యానాదులకు గతంలో ఆధార్ లేని వారిని గుర్తించి ప్రభుత్వం ఆధార్ , రేషన్ , ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటుందన్నారు.50 వయసు దాటిన ఎస్. టి. లకు పెన్షన్ అమలు చేయాలన్నారు.కావున ఎస్టీ లు ఆధార్ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# తూకంలో తేడాలు లేకుండా చూసుకోవాలి



**చీరాల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** తూకంలో వ్యాపారులు నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని చీరాల ఏ ఎల్ ఓ నాగేశ్వరరావు అన్నారు శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు విక్రయించే వస్తువుల కొలతలలో తేడాలు వుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తన పరిధి లోఈ ఏడాది 171 కేసులు నమోదు చేశామన్నారు.నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.ఎం అర్ పీ కన్నా అధిక ధరలకు విక్రయాలు చేసిన వారిపై ఇప్పటి వరకు రూ 9,31000 జరిమానా విధించామని తెలియ జేశారు. ప్రజలు కూడా తమ పరిధిలో ఎక్కడైనా తూనికలు కొలతలలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# వృద్ధురాలు అదృశ్యం



**చీరాల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** మతి స్థిమితంతో బాధ పడు తోన్న ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధి యర్రబాలెం శ్రీనగర్ కాలనీలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు యర్రబాలెం శ్రీనగర్ కాలనీ కి చెందిన నల్లమోలు లక్ష్మీకాంతం (74) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా మతి స్థిమితం తో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారు జామున 5గంటల సమయంలో ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం వెతికినా కనిపించలేదు. వృద్ధురాలు లక్ష్మి కాంతం ఆచూకీ తెలిసిన వారు సెల్ :93918 70872 లకు సమాచారం అందించాలని కోరారు.

# యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**మంగళగిరి,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి దేవస్థానం సెంటర్లో ఏపీఎస్పీ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు కుమారుడు తాటి శివ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, భగీరథ ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లు హాజరై భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణారావు తన కుమారుడు జన్మదినోత్సవం సందర్భంగా యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లు వీకే గోవర్ధనరావు, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, వై గోవిందయ్య, డీవీ సుబ్బారావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ శివ శంకరరెడ్డి, నాయకులు గోవాడ రవి, మైలా శ్రీనివాసరావు, నల్లగొర్ల బాజీ యదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేసిన స్థానిక నాయకులు



**మంగళగిరి , అక్టోబర్ 25 ( ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 18 వార్డుకు చెందిన ఉప్పల మల్లేశ్వరికి రూ. 1,60,000 విలువైన చెక్కును, తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన జొన్నా హరితకు రూ. 1,05,000 విలువైన చెక్కును టీడీపీ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. సీఎం సహాయ నిధికి సిఫార్సు చేసిన మంత్రి నారా లోకేష్‌కు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ కౌన్సిలర్ దామర్ల పద్మజ, కారంపూడి చిరంజీవి, దామర్ల రాంబా బు, అందె మురళి, గాదె వినాయ్, శనకా బుజ్జి, కునపురెడ్డి రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు



**బాపట్ల ,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలీస్ సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు" అను అంశం పై వ్యాసరచన పోటీలను పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ పోటీలలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు అహర్నిశలు కృషిచేస్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఒక కుటుంబం ఉంటుంది, కానీ పోలీస్ మాత్రం తన కుటుంబంతో పాటు సమాజాన్ని కూడా తన కుటుంబంలో భాగంగా భవిస్తాడన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించేందుకు తమ ప్రాణత్యాగాలకు కూడా వెనుకాడరని తెలిపారు. పోలీస్ సిబ్బందిలో వున్న ప్రతిభను వెలికి తీసేందుకు, ప్రస్తుత సమాజంలో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు పాటు పడుతున్న తీరును ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో "ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు" అను అంశం పై పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# విజ్ఞాన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు రూ.40 లక్షల విలువ కలిగిన దుస్తులు పంపిణీ



**గుంటూరు , అక్టోబర్ 25( ఆంధ్రపత్రిక ):** చేబ్రోలు మండలం వడ్ల మూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్ర హీంపట్నం మండలం కొటికలపూడి గ్రామం లోని వరద బాధి తులకు రూ.40 లక్షల విలువగల దుస్తుల కిట్లు పంపిణీ చేశా మని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఇటీవల వరద ప్రాంతాల్లో ముంపుకు గురైన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలోని 3000 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. బాధితులకు అందజేసిన దుస్తుల కిట్లో చీర, పంచ, 2 టవళ్లు, దుప్పట్లు పెట్టి పంపిణీ చేశామన్నారు. ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన 500 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని తెలియజే శారు. కష్ట సమయంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్పందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. అలాగే ప్రజలందరూ మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. వరద సహాయక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, ఆధిపతులు అభినందించారు.

# 28 నుంచి ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభం



**మంగళగిరి, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మంగళగిరి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి దేవస్థానం ఆవరణలో శ్రీ రాధాకృష్ణా యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకృష్ణా యోగి గురూజీ తెలిపారు. మూడు వారాలు పాటు జరిగే యోగ శిక్షణ శిబిరంలో యోగాసనములు, ధ్యానం లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఋషులు, మునులు అందించిన యోగ సాధన ద్వారా మానసిక, శారీరిక వ్యాధు లతో పాటు 72 రకాల దీర్ఘ కాలిక వ్యాధులు మటుమాయమవుతాయన్నారు. ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురూజీ విజ్ఞప్తి చేశారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే

# ఆర్డీఓకి ఫిర్యాదు చేయండి



### జిల్లా ఇన్చార్జి మంత్రి వీరాంజనేయులు

### మంత్రి చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ

**విశాఖపట్నం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** తల్లిదండ్రులను విస్మరిస్తే వారి పిల్లలపై ఆర్డీవోకి ఫిర్యాదు చేయవచ్చని, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయులు అన్నారు. వయో వృద్ధులు తల్లి తండ్రుల పోషణ, సంక్షేమం చట్టం 2007 గురించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్. డోల బాల వీరాంజనేయులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ చట్టం ప్రకారం తల్లి తండ్రులను, వృద్ధులను సంరక్షించే భాధ్యత ను పిల్లలు కలిగి ఉన్నారని, వారు వారి భాధ్యతలును విస్మరిస్తే శిక్షర్హులు అవుతారిని వృద్ధులు అయిన తల్లి తండ్రులు ఈ విషయమై రెవెన్యూ డివిజనల్ అధికారి వద్ద పిటిషన్ దాఖలు చేయవచ్చు అనితెలిపారు. తల్లి తండ్రులు వారి పిల్లలకు ఆస్తిని బహుమానం గా ఇస్తే ఆయా గిఫ్ట్ డీడ్స్‌లో తమను బాగా చూసుకోవాల అనే కండిషన్ పెట్టి రిజిస్ట్రేషన్ చేస్తే ఈ ఆక్ట్‌ను సమర్ధంగా అమలు చేయ వచ్చని అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ పాల్గొన్నారు.



## గరుడ వాహనంపై

# ఊరేగిన మలయప్ప

### వాహన సేవలో పాల్గొన్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న 12వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృత మండపారాధన, శోభాయాత్రగా గోదావరీ నదీ జల సంగ్రహణ, మహాస్నపనం, ప్రధాన హోమాలు, లక్ష కుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వస్తి వచనం, ప్రధాన హోమాలు, మహాలక్ష్మీ మూలమంత్ర పూర్వక మహాలక్ష్మీ హోమం, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రికి మలయప్ప అలంకరణతో గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాహన సేవలో పాల్గొన్నారు. మాడవీధుల్లో వివిధ కళారూపాలు, వాయిద్య, నృత్య బృందాలతో కన్నులపండువగా వాహనోత్సవం సాగింది.



## తాగునీటి సమస్య లేకుండా

# సత్వర చర్యలు

**- సర్పంచ్ దిమ్మల అప్పారావు**



**మునగపాక, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మునగపాక గ్రామంలో ఎప్పటికప్పుడు తాగునీటి సమస్య లేకుండా సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు. గ్రామంలో సాంబశివకోవుల వద్ద, పల్ల పల్లపు వీధిలోని మంచినీటి చేతిపంపులు మరమ్మతులు చేపట్టారు. శుక్రవారం చేపట్టిన ఈ పనులను సర్పంచు దిమ్మల అప్పారావు పర్యవేక్షించారు.

## రేషన్ సరుకులను దారి మళ్లించే

# వారిపై నిఘా ఉంచాలి

### అవకతకలకు పాల్పడిన వారిపై 6ఏ కేసులు నమోదు చేయాలి

### పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించిన జేసీ కె.మయూర్ అశోక్



**విశాఖపట్టణం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** రేషన్ దుకాణాల్లో, ఎం.ఎల్.ఎస్. నిల్వ కేంద్రాలు పాయింట్లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని, అవకతవకలకు పాల్పడిన వారిపై 6ఏ కేసులు నమోదు చేయాలని, పౌర సరఫరాల శాఖ అధికారులను, తనిఖీ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. రేషన్ సరుకులు దుర్వినియోగం కాకుండా చూడాలని, దారి మళ్లించే వారిపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధం గా వ్యవహరించే వారిపై క్రిమినల్ చర్యలకు ఉపక్రమించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఆయన పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, తనిఖీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రేషన్ సరుకుల పంపిణీ, దుకాణాల నిర్వహణ, ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ అందజేత, తనిఖీలు, కేసుల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో బినామీల పేర్లపై కొంతమంది దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, రేషన్ సరుకులు కూడా సమీపంలో ఉన్న హోల్ సేల్ దుకాణాలకు తరలిపోతున్నట్లు పలు పత్రికల్లో ప్రతికూల కథనాలు వస్తున్నాయని దీనిపై కింది స్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేషన్ దుకాణాలు, ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని వాస్తవ పరిస్థితులపై నివేదిక అందించాలని ఆదేశించారు. హోల్ సేల్ దుకాణాలపై బృందాలుగా వెళ్లి దాడులు చేయాలని సూచించారు. రాత్రి పూట కూడా తనిఖీలు చేపట్టాలని, ఎక్కడైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని సంబంధిత అధికారులకు చెప్పారు. రబ్బర్ స్టాంపుల వినియోగంలో కూడా అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా యని దీనిపై కూడా దృష్టి సారించాలన్నారు. పక్కాగా తూనిక లు చేపట్టిన తర్వాత మాత్రమే గోదాముల నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్లకు సరుకులు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎండీ యూ వాహనాలు ఉదయం 7 గంటల నుంచే ప్రజలకు అందుబా టులో ఉండాలని, ఇంటింటికీ వెళ్లి బియ్యంతో పాటు మిగిలిన సరుకులు కూడా పక్కాగా అందజేయాలని ఆదేశించారు. సమావే శంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం శ్రీలత, జిల్లా సహాయక పౌర సరఫరాల అధికారి కల్యాణి, ఇతర ఏఎస్వోలు, సీనియర్ తనిఖీ అధికారులు, జూనియర్ తనిఖీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవాని కాలనీలో దుర్గమ్మకి

# ప్రత్యేక పూజలు



**మొగల్తూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం భవాని కాలనీలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సుదర్శనం రామ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా ప్రత్యేక

# హోమాలు, పూజలు



**మునగపాక, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మండలంలోని తోటాడ పంచాయతీ పరిధిలో గల గవర్ల అనకాపల్లిలో భక్తులను ఎల్లవేళల కాపాడే మరిడిమాంబ అమ్మవారి దేవాలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో ఆలయం పునఃనిర్మాణం చేయాలని గ్రామస్తులు ముందుకు వచ్చారు. విరాళాలు పోగుచేసి కొత్త ఆలయాన్ని నిర్మిస్తున్నారు. అమ్మవారి చలనం చేసిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి మంగ వేణి కోటేశ్వరరావు, దొడ్డి రమేష్, చదరం భాస్కరరావు, ఆడారి ప్రసాద్, పోల మరశెట్టి మురళి, దొడ్డి రమేష్, బొడ్డేడ రాము పాల్గొన్నారు.

# మా భూములకు పట్టాలి ఇప్పించండి

### గిరిజన భూములు పట్టాలపై స్పందించని అధికారులు...

### అధికారుల చర్యలేవి? ఎక్కడ?



**రౌతులపూడి, అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):** రౌతులపూడి మండలం ఎస్ పైడిపాల గ్రామంలో నైనాలమ్మ తల్లి (చింత) గొర్రెబోతలుమెట్ట సమీపంలో సర్వే నెం: 1లో మా తల్లిదండ్రులు, మేము సుమారు 15-20 సంవత్సరాల నుండి కొండ పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాము. మేము చేస్తున్న ఈ భూములకు పట్టాలు ఇవ్వమని పలుమార్లు అధికారులు విన్నవించు కున్నాము. అప్పుడు వారు ఈ విధంగా రీ సర్వేలు జరుగుతాయిని అప్పుడు పట్టాలు ఇస్తామని చెప్పియున్నారు. ఆ తర్వాత ఫారెస్ట్ భూము అని సర్వే చేసి ఇది రెవిన్యూ భూమా?పారెస్టు భూమా ? అని నిర్ధారణ చేసి చెబుతామని చెప్పి, మేము వారు ఎప్పుడు వస్తారని ఎదురు చూస్తు ఉన్నాము. మేము ఆ యొక్క భూములను వదలేసామని వైసీపీ నాయకులు అండదండలతో ఎస్ పైడిపాల గ్రామానికి చెందిన 1)గొల్లు శ్రీనివాస్ (శ్రీనుబుజ్జి )2)రాళ్లపల్లి శివ 3) గొల్లు నాగబాబు 4)చింతల శ్రీను 5)గొల్లు సత్తిబాబు మరి కొంతమంది నాన్-ట్రైబులకు చెందిన వారు అక్రమంగా అక్రమించి జెసీపీ మెషిన్నుతో పని చేయించి జమాయిల్ మొక్కలు వేయగా మాకు తెలియవచ్చినది. ఈ విషయం.తెలియగా జిల్లా కలక్టర్‌కి పిర్యాదు చేయగా వారు ఇది ఫారెస్ట్ భూమా? రెవిన్యూ భూమి అని నిర్ధారణ చేసి, రెవిన్యూ భూమి అయితే పట్టాలు ఇస్తామని చెప్పియున్నారు.. కలక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ వారు, ఫారిస్టు వారు 23/10/24 తేదిన యొక్క భూమిలను సర్వే చేసి ఇది రెన్యూ భూమిగా నిర్ధారణ చేసినారు. కావున అధికారులు తక్షణమే అక్రమంగా భూమిలోన ప్రవేశించిన వారిని తొలగించి గిరిజనలైన మాకు పట్టాలు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కోరిప్రార్థిస్తున్నాము. పై విషయాలను పరిశీలించి అక్రమర్జులైన వారు రాజకీయ -డబ్బు పలుకుబడితో, ఇంకా వారు పట్టాలు చేయించుకోవాడానికి అధికారులను త్రప్పుద్రోవ పట్టిస్తున్నారు. గిరిజనులు పట్టాలు గిరిజనులకు ఇప్పించండి మహాప్రభు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి**



**అరకులోయ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి వారి సిబ్బంది నేడు అరకులోయ మండల పరిధిలో గన్నెల పంచాయితీ గ్రామంలో గల ప్రభుత్వ హైస్కూల్ లో సందర్శించి పిల్లలకు ఎవర్నెస్ ప్రోగ్రాం పెట్టడం జరిగింది. ఈ యొక్క ఎవర్నెస్ ప్రోగ్రాంలో పిల్లలకు ముందుగా నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది అలాగే పిల్లల్ని ఉద్దేశించి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండా లని ఖైనీ, గుట్కా, గంజాయి నాటు సారా లాంటి డ్రగ్స్‌కు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని పిల్లలను అవేర్నెస్ కల్పించడం జరిగింది నేడు కార్యక్రమంలో అరకులోయ ఎంఓ త్రినాథ్ అరకులోయ పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కే.పీ.పాలెంలో 21వ పశుగణన సర్వే కార్యక్రమం ప్రారంభం



**మొగల్తూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామంలో శుక్రవారం ఉదయం 21వ అఖిలభారత పశు గణన సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అందే వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వారు గ్రామములో అమలు చేసే 21వ అఖిల భారత పశుగణన సర్వే కార్యక్రమం సక్రమంగా విజయవంతం అయ్యేందుకు గ్రామ ప్రజలు తమ సహకారం అందించాలని కోరారు. ప్రతి ఇంటింటికి సర్వే సిబ్బంది వచ్చినప్పుడు అవసరమైన సమాచారాన్ని తప్పనిసరిగా అందించి సర్వే సక్సెస్ అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేపీ పాలెం సౌత్ ఎంపీటీసీ అందే ముక్తేశ్వరావు (దొరబాబు), కె.పి.పాలెం సౌత్ గ్రామం పశుసంవర్ధన్ శాఖ కార్యాలయ అధికారి గుబ్బల శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రౌతులపూడి పోలీసులు సారా బట్టిపై దాడి



**రౌతులపూడి, అక్గోబరు 25 (ఆంధ్రపత్రిక):** రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో బాబు చెరువు గట్టుని ఆనుకుని రహస్యంగా సారాబట్టి నిర్వహిస్తున్నట్లు రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 150 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కూరాకుల దేవుడు మరియు కొంకిపూడి ఏసుబాబు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు.

## రెవిన్యూ రికార్డులలో తప్పులు సరిచేసి, అసైన్మెంట్ ల్యాండ్‌లో ఉన్నవి

# ఆన్లైన్ చేయాలి

**- సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు**



**మునగపాక, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మండలంలో పాటిపల్లి గ్రామంలో భూముల రీ సర్వే, రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామంలో రెవిన్యూ సదస్సు ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ సర్వే ల్యాండ్ రికార్డు ఎ.డి.మనీషా త్రిపాటి, తహసిల్దార్ ఎస్.ఆది నాగేశ్వరరావు, రీ సర్వే డిటి పడాల్, ఆర్ఐ కిషోర్, వీఆర్వో నూకసూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సబ్బి శ్రీనివాసరావు మాట్లాడుతూ నారాయుడిపాలెం పరిధిలో సర్వే100/7లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని సర్వే చేయించి పంచాయతీకి అప్పగించాలని వారు కోరారు. తమ భూములు వివరాలను ఆన్లైన్ చేయించాలని తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి సత్యనారాయణ, కాకర లక్ష్మి, కాకర నూకరాజు, నారాయుడుపాలెం సర్పంచ్ కోరుకొండ వెంకటి రాజు, మండల విఆర్వోలు, మండల సర్వేయర్స్ పాల్గొన్నారు.

# అయోడిన్ లోప రుగ్మతల నివారణపై ర్యాలీ




**విశాఖపట్నం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవంపై రాలి నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ఆధ్వర్యంలో, జిల్లా ప్రోగ్రాం అధికారులు ఈ నెల 21 నుంచి జరుగుతున్న ప్రపంచ అయోడిన్ దినోత్సవ వారోత్సవాలను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విశాఖపట్నం జిల్లాలో ప్రతీ స్కూల్ నందు మంచి ఆరోగ్యం కొరకు రోజుకు ఒక స్పూన్ కంటే ఎక్కువగా అయోడిన్ ఉప్పు వాడరాదని తెలియచేసారు. అయోడిన్ లోప ఋగ్మతుల నివారణ దినోత్సవం సందర్భంగా డా.విశ్వనాధం వాంబే కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో గల సునీల్ శర్మ కోలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లల్లో అవగాహన కల్పించారు. తదుపరి జిల్లా అధికారులు అయోడైజ్డ్ ఉప్పు యొక్క ఉపయోగాలు వివరించారు. అయోడిన్ మన శరీరానికి కావలసిన ఒక సూక్ష్మ పోషకం, అయోడిన్ లోప రుగ్మతల నివారణకు- అయోడైజ్డ్ ఉప్పునే వాడండి. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల అయోడిన్ ఉప్పునే వాడండి మీరు తినే ఆహారంలో అయోడిన్ లోపం ఉన్నట్లు ఐతే-గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, మృత శిశు జననాల, నెలలు నిండకుండా ప్రసవం జన్మించిన పిల్లలలో పుట్టుకతో లోపాలు సంభవించవచ్చు. తినే ఆహారంలో అయోడిన్ లోపిస్తే పిల్లలలో మరగుజ్జుతనం, బుద్ధి మాంద్యం, చెవుడు, మూగ వంటి వైకల్యములు సంభవిస్తాయి-వీటిని నివారించడానికి అయోడిన్ ఉప్పునే వాడండి. అయోడిన్ లోపం వాళ్ళ థైరాయిడ్ గ్రంధి పెరిగి గొంతు వద్ద వాపు ఏర్పడుతుంది. దీనినే "గాయిటర్" అంటారు. అందుకే ఎప్పుడూ అయోడిన్ గల ఉప్పునే వాడండి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎన్.వి.సమత, ఇతర ప్రోగ్రాం అధికారులు, వాంబే కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.సుస్మిత గారు, ఇతర ఆరోగ్య సిబ్బంది నాగభూషణం, పాల్గొన్నారు.

## కాయగూరల మార్కెట్ అన్న సమారాధనలో

# పాల్గొన్న మాజీ మంత్రి కొత్తపల్లి



**మొగల్తూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో కూరగాయలు, మాంసం వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్ కూరగాయల మార్కెట్ లో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కూరగాయల మార్కెట్లో శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న సంతర్పణ కార్యక్రమంతో కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొని అమ్మవారి ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. దసరా ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. మొగల్తూరు గ్రామం నలుమూలల నుండి సుమారుగా 5 వేల మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు.

# గుమ్మళ్ళదొడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ

### రామాలయంలో తలుపులు వేసుకున్న గణేష్ సూర్యచంద్ర

### అస్సాగో కంపెనీ మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్





**గోకవరం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ మూసివేయాలని, జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన ఈకంపెనీ బయట ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ, గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ఆమరణ దీక్ష చేపట్టిన, కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరోతి శివగణేష్, సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్యచంద్ర శ్రీదేవి దంపతులు 4వ రోజు దీక్షలో సాయంత్రం రామాలయంలోకి చేరుకుని తలుపులు వేసుకున్నారు. రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు పోలీస్ సిఐలు వీరయ్య గౌడ్, వై రాంబాబు, గోకవరం ఎస్సై పవన్ కుమార్‌లతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా దీక్షలో ఉన్న నాయకులు ముందస్తు వ్యూహంతో రామాలయంలోనికి వెళ్లి తలుపులు వేసుకున్నారు. రామాలయంలో ఉన్న నాయకులతో అడిషనల్ సుబ్బరాజు కొద్దిసేపు చర్చించారు. కంపెనీని మూసివేసిన తర్వాత, ఈనాలుగు గ్రామాల ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుని ఈ కంపెనీ ఇక్కడ ఉండాలా వద్దా అనేది అప్పుడు మాత్రమే నిర్ణయం తీసుకోవాలని దీక్షలో ఉన్న నాయకులు గ్రామ ప్రజలు పోలీస్ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఆమరణ దీక్షకు మద్దతుగా శనివారం నాలుగు గ్రామాల ప్రజలు బంద్ ప్రకటించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి చేరుకుని కంపెనీ తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు వివిధ ప్రాంతాల నుండి నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం అమలు చూపేవరకు దీక్ష విరమించబోమని దీక్షలో ఉన్న నాయకులు బాధితులు తెలియజేశారు. శాంతియుతంగా దీక్ష ద్వారా సమస్యను ప్రభుత్వానికి తెలియజేస్తామని వివరించారు. ఈకంపెనీ వల్ల భవిష్యత్తులో తమ గ్రామాలు నివాసయోగ్యానికి పనిచేయకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని పల్లెలను ఈకంపెనీ వల్ల కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం కంపెనీని ఇక్కడ నుండి తొలగించాలని గుమ్మళ్ళదొడ్డి గ్రామ పంచాయతీల నుండి పాలకవర్గం తీర్మానాలు చేసి, ఉన్నతాధికారులకు అందజేస్తామని గుమ్మళ్ళదొడ్డి గ్రామ సర్పంచ్ శరకణం రామలక్ష్మి తెలిపారు. నాలుగు గ్రామాల ప్రజల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించగలదని ఆమరణ నిరాహారదీక్షకు దిగిన జగంపేట కాంగ్రెస్ ఇంచార్జి మరోతి శివగణేష్, పాటంశెట్టి సూర్యచంద్రలు అన్నారు. పవన్ కళ్యాణ్ స్పందించిఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చూపాలని వారు డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం అమలు అయ్యేవరకు శాంతియుతంగా నిరసన కొనసాగించడానికి వివిధ శాఖల అధికారులు సహకరించాలని బాధితులు కోరారు. ఆమరణ దీక్షకు మద్దతుగా శుక్రవారం గ్రామ సర్పంచి శరకణం రామలక్ష్మి మురళి, అబిరెడ్డి చిన్ని, అచ్చుతాపురం మాజీ ఎంపీటీసీ మాసారపు అప్పారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల రత్నాజీరావు, కొండా శ్రీను, బూలా అబ్బులు, చందాసి చినబాబు, ఏగి బాబురావు, పేరారపు సత్తిబాబు, తదితరులు దీక్షలో పాల్గొనగా, పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకుని సంఘీభావంగా నిలిచారు.



# గిరిజన హక్కులు చట్టాలు, జిఓ నెంబర్ 3 కోసం చర్చ

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డితో కలిసిన పాచిపెంట శాంతకుమారి ఏపీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ

**అరకులోయ,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** నేడుఆంధ్రరత్న భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విజయవాడ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారధి వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో పార్లమెంట్ వారిగా అరకులోయ విజయ నగరం. నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాచి పెంట శాంతకుమారి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కూటమి రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ అమలు చేయడం విఫలమైంది గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కులు చట్టాలు జిఓ నెంబర్ 3 చట్టబద్ధత కొరకు గిరిజన సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించడం జరిగింది. నేడు కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్పర్సన్ రీమలి నవభారత్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు శతక బుల్లిబాబు అరకులోయ నియోజకవర్గ మండల నాయకు లు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న యువకుడు మృతి

**ముమ్మిడివరం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** తల్లిదండ్రులు మందలించారని మనస్థాపంతో యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముమ్మిడివరం నగర పంచాయతీ రాజు పాలెంకు చెందిన తాడాల దుర్గాప్రసాద్ 25. తల్లిదండ్రులతో కలిసి ముమ్మిడివరం పోలీస్ క్వార్టర్స్ వెనుక నివసిస్తున్నాడు. ఆప్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దుర్గాప్రసాద్‌కు సోదరి అనారోగ్యం గురవటంతో పుట్టింటి దగ్గరే ఉండి వైద్య సేవలు పొందుతుంది. వైద్య సేవలకు డబ్బులు లేకపోవడంతో దుర్గ ప్రసాద్ తల్లిదండ్రులు సొమ్ములు ఇవ్వట్లేదని అతనిని మందలించడంతో ఈనెల 23న గడ్డి మందు తాగి అపస్మారక స్థితికిలోను అవటంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడనుండి నుండి మెరుగైన వైద్య సేవలకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు ముమ్మిడివర ఎస్సైడి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేపట్టారు.

# హాస్టల్ మెనూ అమలులో నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### -ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు



**డుంబ్రిగుడ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం అమలు చేస్తున్న భోజన మెనూలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పదని గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి మల్లికార్జునరావు హెచ్చరించారు. మండలంలోని సొవ్వా గిరిజన ఆశ్రమ బాలుర ఆశ్రమ పాఠశాలలో భోజన మెనూ అటకెక్కెడమే కాకుండా సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు చేయాలని అధికార యంత్రాంగం స్పందించారు. ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు ఆ పాఠశాల్లఓ సందర్శించి భోజన మెనూతోపాటు రోజువారి మెనూ అమలు తీరుపై పరిశీలించారు. ప్రభుత్వ నిభందనల మేరకు విద్యార్థులకు సిద్ధం చేసిన పోషకాహారాన్ని కలిస తీసుకోవాలని, ప్రత్యేకంగా వంట చేసి ఆచరించడం తగదన్నారు. ఇప్పటికైన భోజన మెనూ అమలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాశరథి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### వల్లంపూడి ఎస్.ఐ బొడ్డు దేవి



**వేపాడ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** విద్యార్థులు మత్తు పదార్దాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో మెలగాలని వల్లంపూడి ఎస్.ఐ దేవి విద్యార్థులకు సూచించారు. మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎస్.ఐబొడ్డు దేవి శుక్రవారం సందర్శించారు.పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 8,9 తరగతుల విద్యార్థులకు ఆతవ రవి శంకర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలో నిర్వహించారు. అలాగే విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిస కాకూడదని తెలిపారు.సెల్ఫోన్లకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు జగన్నాథం, సన్యాసి రావు,రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### వాహనదారులకు నిరుపయోగంగా

# మారిన మొగల్తూరు బీటీ రోడ్డు రహదారి



**మొగల్తూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు గ్రామంలో 216 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మొగల్తూరు కన్నయ్య గూడెం నుండి లాకులు వరకు గల ఆర్ అండ్ బి రహదారిపై ఇటీవల జాతీయ రహదారి అభివృద్ధి సంస్థ పరివేక్షణలో నిర్మించిన బీటీ రోడ్డు వాహన ప్రయాణికులకు ప్రయోజనకరంగా లేదని మొగల్తూరు గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆర్ అండ్ బి శాఖ మరియు జాతీయ రహదారి అభివృద్ధి అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఈ రహదారి ప్రస్తుతం వెడల్పు తగ్గి ప్రయాణికులకు అసౌకర్యముగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి పై బీపీ రోడ్డు నిర్మించే సమయంలో ఆర్అండ్‌బి శాఖ అధికారులు రహదారి పొడవు వెడల్పు జాతీయ రహదారి అభివృద్ధి శాఖ అధికారులకు అప్పగించడంలో ఏర్పడిన లోపం వల్ల ఈ రహదారి ఈ సమస్య ఏర్పడిందని మొగల్తూరు గ్రామానికి చెందిన పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కోట్ల నిధులతో జాతీయ రహదారి అభివృద్ధి శాఖ అధికారులు పర్యవేక్షణలో నిర్మించిన ఈ రహదారి ఎందుకు ఉదయం లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. పూర్వం రహదారి వెడల్పు కన్న ప్రస్తుతం రహదారి వెడల్పు బాగా తగ్గడం వల్ల ఇరుకు రహదారిపై వచ్చే పోయే వాహనదారులుకు అసౌకర్యం ఏర్పడిందని మొగల్తూరు గ్రామస్తులు సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు. ప్రస్తుతం నిర్మించిన రహదారి సైడ్ మార్జిన్లు రోలింగ్ చేయకపోవడం వల్ల ఈ రహదారిపై వెళ్లే వాహన ప్రయాణికులు ప్రతిరోజు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి నిర్మాణం వలన వాహన ప్రయాణికులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని మొగల్తూరు గ్రామ ప్రజలు సంబంధిత ప్రజాప్రతినిధులపై ధ్వజమెత్తుతున్నారు.

# కూచిపూడి నృత్యంతో అలరించిన కౌముది విద్యార్థులు



**వేపాడ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గంలోని కొత్తవలసలో భారత్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం అండర్ (19) 68వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర హోమ్ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగళపూడి అనిత, నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, డి.వి.ఈ.ఓ భీమ శంకరరావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపు కోట పట్టణానికి చెందిన కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు కూచిపూడి నృత్యంతో ముఖ్య అతిదులైన మంత్రి, ఎమ్మెల్యే, మిగతా సిబ్బందిని అలరించారు.విద్యార్థుల నృత్యన్ని మెచ్చుకున్న ముఖ్య అతిదులు కౌముది గ్లోబల్ స్కూల్ విద్యార్థులకు మెమోంటోను బహుకరించారు.విద్యార్థినిలను పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి,డ్యాన్స్ మాస్టర్ తాతారావు, పాఠశాల సిబ్బంది అభినదించారు.

# పేరాబత్తులను గెలిపిద్దాం: ఎమ్మెల్యే అనందరావు



**అమలాపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు అన్నారు.అమలాపురం మెట్ల రమణబాబు స్వగృహంలోలో జరిగిన ఎన్‌డిఏ కూటమి నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజ శేఖర్‌లు మాట్లాడుతూ తమ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, పెచ్చేట్టి చంద్ర మౌళి, పెచ్చేట్టి బాబు, యాళ్ల దొరబాబు, మోకా సుబ్బారావు, ఏడిద శ్రీను, లింగోలు పండు, తిక్కిరెడ్డి నేతాజీ, అల్లాడ స్వామి నాయుడు, నల్లా స్వామి, సుదా చిన్నా, ఆర్‌డిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యనదించాలి

### - ఎంఈఓ బాల భాస్కరరావు



**వేపాడ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనదించాలని మండల విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. మండలంలోని జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా ఆయన పాఠశాల పరిసరాలను,తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు చతుర్విధ ప్రక్రియలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ పంటల ద్వారా రైతులు అధిక రాబడులు సమపార్జించాలి

### సబల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రావణి...



**వేపాడ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):** రైతులు ప్రధాన పంటలతో పాటుగా అంతర పంటలు సాగు చేయడం ద్వారా అధిక రాబడులను సముపార్జించుకోవచ్చని సభల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రావణి తెలిపారు. శుక్రవారం ఆమె మండలంలోని కే.జీ పూడి గ్రామంలో రైతులకు 13 రకాల మొక్కలను,పలు తొలకరి నవధాన్య విత్తనాలను,కాయగూరల విత్తనాలను పంపిణీ చేశారు.సభల్ ప్రాజెక్టులో భాగంగా తొలకరిలో నవధాన్య విత్తనాలను కాయగూరలు విత్తనాలను రైతులు నాటడం ద్వారా అధిక రాబడులు పొందవచ్చును తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని 19 గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు.అంతర పంటలు వేయడం ద్వారా అదనపు ఆదాయంతో పాటు పంటను ఆశించే చీడపీడలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. అదేవిధంగా స్కూల్ మరియు అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రీషియన్ గార్డెన్స్ కొరకు 18 రకాల ఆకుకూరలు మరియు కూరగాయలు విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు బాధ్యతాయుతంగా మొక్కలను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఎ.వెంకట్రావు,జనార్ధన్ రావు,ఎం.టి ఈశ్వరరావు,పెంటయ్య,మల్లేష్, సన్యాసమ్మ,రాము, నారాయణమ్మ, సి.ఎస్.ఎ శ్రీనివాసరావు, పలుపాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది,ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు.. మీరైనా సర్వేలు చేసిన

# గ్రామాలకు న్యాయం చేయండి?

### ఇళ్ల పరిహారంలో మిగుల్చుకుంటున్నారా?

### పెండింగ్ లిస్ట్‌లో వున్నా అందరికి సర్వేలు చేయరా?

### ఇక్కడ ప్రజలకి సమాధానం చెప్పే అధికారులు ఎవరు?



గత రెండేళ్ల క్రితం 41.5 కాంటూరులో కొన్ని గ్రామాలు కలిపి నోటిఫికేషన్ వేసిన గత వైసీపీ ప్రభుత్వం తర్వాత కొన్ని సర్వేలు చేసి సంవత్సరంన్నర కాలం గడిచిన ఇళ్ల సర్వేలు కూడా ఒక కొలిక్కి రాలేదు. 2013 భూసేకరణ చట్టప్రకారం రెండేళ్లు గడిస్తే వేసిన నోటిఫికేషన్‌ల్ల గడువు ముగిసింది. వి.ఆర్.పురం. కూనవరం. చింతూరు. గ్రామలకు చేసిన సర్వేలు ఉపయోగంలో ఉన్నట్టా లేక పోయినట్టా? ప్రస్తుతం చేస్తున్నా సర్వేలు సమస్యలు వున్నా వారికా లేక ప్రభుత్వ రికార్డ్‌లో వ్రాసుకోవడానీకా? గత రెండురోజులనుండి పెండింగ్ వున్నా సర్వేలు సచివాలయంలో చేస్తున్నారా? క్షేత్రస్థాయిలోకి వచ్చి ఎన్ని చేశారు. ఈ సర్వేలే ఒక తప్పుడు తడక.. మావి గోడలు వ్రాయాలని సిమెంట్ అటకలు (సన్షెడ్) కొందరు బాత్ రూమ్‌లు వ్రాయాలని కొందరు ఇలా ఎంతోమంది గతంలో జరిగిన గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తెచ్చిన కొందరికి మాత్రమే సర్వే చేస్తున్నారు..ఎందుకు అప్పుడు పిర్యాదు చేసిన కాగితలు పడ వేశారా..పేర్లు తప్పు పడ్డయని పిర్యాదు చేసిన అవి అలాగే ఉంచారంటే వీరి ప్రభుత్వ ఉద్యోగ నిర్వహణ నిబద్ధతకు నిదర్శనం.. ఇంత మంది ఉసురు పోసుకోవడం మంచిది కాదు.. క్షేత్ర స్థాయిలోకి వచ్చి పరిశీలించి అవి నిజమో కాదో తేల్చవలసిన అవసరం అధికారులకు లేదా..? అవగాహనా లేని యువకులను ఈ సర్వేలకు పంపడం వారికి నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం కనబడుతుంది. ఎందరో అభాగ్యుల జీవితాలతో ముడిబడివున్న సర్వేలునిర్లక్ష్యంగా నిర్వహించడం న్యాయమా? బి.సి.కాలనీ సమస్య ఇప్పటికైనా తేల్చుతార.. అని అక్కడ భాధితులు వేయి కళ్ల తో ఎదురు చూస్తునారు..ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారక పోవడం శోచనీయం. టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత పోలవరం నిర్వశితులకు తగిన న్యాయం చేస్తారని ప్రాజెక్టు భాదిత గ్రామప్రజలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న ఇప్పటి వరకు కనీసం ఇచ్చిన హామీ కు స్పందన కూడా లేదు. మొన్నటి పోలవరం ప్రాజెక్టు నిధులలో వేయి కోట్లు 5నెలల్లో పునరావాసంకు ఖర్చు చేయాలని కేంద్రం గడువు ఇచ్చినట్టు సమాచారం..ఈ మూడు మండలాల గ్రామాలప్రజల వెతలు గమనించి నిర్వశితలకు పరిహారం ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే శిరీషదేవిని కోరుతున్నారు. ముంపు మండలాల ప్రజల కష్టాలు అర్థం చేసుకొని అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిది ఐనా ఏమాత్రం బెదురు లేకుండా ముంపు గ్రామాల జన గోస వినిపించడంతో ఈ ప్రాంత ప్రజలు తమ ఆశలన్ని ఎమ్మెల్యే శిరీషదేవి మీద పెట్టుకున్నారు. శిరీష దేవి క్రింది స్థాయి నాయకులకు ఈ విషయంపై దిశా నిర్దేశం చేయాలి. ఈ నోటిఫికేషన్‌లు ఈ సర్వేలపై అధికారులతో చర్చించి తగిన న్యాయం చేయాలనీ గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఇచ్చిన పరిహారం లో కొందరికి రాలేదు. ఆ గ్రామాలలో పరిహా రం తీసుకున్న వారు కొందరు పునరావాస గ్రామ లకు వెళ్లగా రాని వారు నష్ట పరిహారం గురించి ఎదురు చూస్తూ ఇక్కడే వున్నారు. వారు తమ సమస్య పరిష్కారం గురించి ఎదురుచూస్తువున్నారు. శ్రీ రామగిరి గ్రామంలో ప్రతి సారి వచ్చిన వరదలకు పుట్టుక్కున మునుగుతుంది. తమకు కేటాయించి న పునరావాస గ్రామల్లో ఇళ్ళు నిర్మాణం ఆ సంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ముంపు వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



ప్రకాశం బ్యారేజీ నుంచి మిగులు జలాలను విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



విజయవాడలోని సీతానగరం వద్ద దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీలో కొంత భాగం...



అమరావతి ప్రాంతంలో కొత్త రైల్వే లైన్ మంజూరు ప్రకటించటంతో సంబరాలు చేసుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నేతలు...





రాబోయే దీపావళి కోసం మట్టి దీపాలను తయారు చేస్తున్న కార్మికుడు..



# ఏపీ ప్రజల ఆశలు?

## కేంద్రం నుంచి భారీగా నిధులు...

**అమరావతి, అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):** ఏపీ ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి రాజధాని వాసుల కలలు చిగురిస్తున్నాయి. ప్రతి దాంట్లో ఏపీకి కేంద్రం నుంచి అగ్ర తాంబూళం అందుతోంది. అడిగిందే తడువుగా ఏపీకి నిధుల వరద పారిస్తోంది. ఒక్క రాజధానికే కాదు శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు అమలాపురం నుంచి అనంతపురం వరకు. నవ్యాంధ్ర నలుమూలలా అభివృద్ధి జరిగేలా భరోసా దక్కుతోంది. కేంద్రం సరైన సమయంలో సహకారం అందిస్తూ ఉండడంతో కీలక ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం తాజాగా అమరావతి రైల్వే అనుసంధానం ప్రాజెక్టుకు సెంట్రల్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2 వేల 245 కోట్ల రూపాయలతో 57 కి.మీ అమరావతి రాజధానికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఇదే కాకుండా మరో గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. ఏపీలో రహదారుల అభివృద్ధికి రూ.252.42 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. దీంతో 2027 టార్గెట్ చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. 2027లోపు రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన మరిన్ని నిధులు పొంది ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తున్నారు. మొత్తంగా జరుగుతున్న పరిణామాలన్నీ శుభ పరిణామాలని అటు ప్రభుత్వం ఇటు ప్రజలు భావిస్తున్నారు.



# ప్రాజెక్టుల నిర్వహణ కోసం రూ.983 కోట్లు

## విడుదలకు సిఎం చంద్రబాబు అంగీకారం
## అధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష

**విజయవాడ,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి నిమ్మల రామా నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో.. ఆ పనులను చేపట్టాలని అధికారుల కు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్ట్‌ల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన 2,323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఏపీవ్యాప్తంగా ప్రాజెక్టలలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు వెంటనే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్, నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం రూ.983 కోట్లు ఖర్చు పెట్టాల్సిఉండగా, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.275 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అధికారులు తెలిపారు. ఏడాదికి అవసరమైన రూ. 983 కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని అన్నారు. పంట కాలువలు, డ్రైన్లు, రిజర్వాయర్లు నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిన తీసుకోవాలని సీఎం సూచించారని అన్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థ విధానాలు, నిర్వహణా లోపాల కారణంగా, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలన పడ్డాయని, ఈ కారణంగా 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న 8.11 లక్షల ఎకరాల సాగుకు అవసరమైన 1047 ఎత్తిపోతల పథకాల నిర్వహణ, రిపేర్ల కోసం పదేళ్లకు యాన్యుటీ పద్ధతిన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# తిరుమలలో టీటీడీ ఈవో విస్తృత తనిఖీలు





**తిరుమల, అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):** టీటీడీ ఈవో జె.శ్యామలరావు అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా వకుళామాత కేంద్రీయ వంటశాలను పరిశీలించిన ఈవో నూతనంగా నిర్మిస్తున్న పీఏసీ-5ను తనిఖీ చేశారు. అక్కడ పనుల పురోగతి గురించి ఇంజినీరింగ్ అధికారులతో ఆరా తీశారు. అనంతరం కౌస్తుభం, సప్తగిరి, ఎస్ఎంసీ, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హొటళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిలా తోరణం వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఔటర్ రింగ్ రోడ్డులో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్మిస్తున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు, ఫుడ్ కోర్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు వేణు గోపాల్, సుబ్రహ్మణ్యం, డీఈ చంద్రశేఖర్, ఎస్టేట్స్ అధికారి వెంకటే శ్వరులు, డిప్యూటీ ఈఓ (హెల్త్) ఆశాజ్యోతి, హెల్త్ అధికారి డా.మధుసూదన ప్రసాద్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఎస్ఆర్ఎంకు ద్వితీయ బహుమతి

## -రూ.1.50 లక్షల నగదు
## బహుమతిని గెల్చుకున్న విద్యార్థులు




**అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):**కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ (మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్) జాతీయ స్థాయిలో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. యూనివర్సిటీకి చెందిన సినిమేట్స్ క్లబ్‌లో సభ్యులైన ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్వాసుల షణ్ముఖ శివ దుర్గేశ్, షేక్ తహీర్, ఆవుల శివలు ప్రకృతి విపత్తులు, భవిష్యత్ తరాలకు కల్పించాల్సిన రక్షణ అనే అంశంపై తయారు చేసిన షార్ట్ ఫిల్మ్‌ను జాతీయ స్థాయి పోటీలకు పంపారు. దేశం నలుమూలల నుంచీ అందిన మొత్తం 74 ఎంట్రీలను పరిశీలించిన న్యాయ నిపుణులు ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థులు నిర్మించిన 'ఆఫ్టర్ షాక్' అనే షార్ట్ ఫిల్మ్‌కు ద్వితీయ బహుమతిని ప్రకటించారు. భూకంపాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఎదుర్కొన్న ఇక్కట్లను చక్కగా వివరించడమే కాకుండా ప్రతికూల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంలో విద్యార్థులు సఫలీకృతులయ్యారు. న్యూఢిల్లీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఈ నెల 23న జరిగిన కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను. రూ.1.50 లక్షల నగదు బహుమతిని అందుకున్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఆర్టీసీ నూతన ఈడి(ఇ),ఈడి(ఓ)లు





**విజయవాడ,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక):**విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా భాద్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ (ఈ.డి.(ఇ),) చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్(ఈ.డి.(ఓ))అప్పల రాజ శుక్రవారం నాడు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



# ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతులకు సొమ్ము

- నియోజకవర్గంలో 32 కోట్లతో అభివృద్ధి పనులు
- ఇచ్చిన మాటకు ఎన్డీఏ ప్రభుత్వం ఒక్కొక్కటి అమలు
- కొత్త బస్సులు కొన్నాకే మహిళలకు ఉచిత ప్రయాణం
- కొత్తబస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల






**కోరుకొండ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక):**ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ప్రభుత్వం సొమ్ములు చెల్లిస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని రాజనగరం ఎమ్మెల్యే బత్తులు బలరామకృష్ణ వెల్లడించారు. కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం గోకవరం డిపో మేనేజర్ యు రామన్న దొర ఆధ్వర్యంలో ఆర్టీసీ కొత్త అద్దె బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఎంతో స్పీడ్‌గా జరుగుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒకొక్కటిగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నాటి వైయస్సార్ ప్రభుత్వంలో రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ధాన్యం అమ్మినప్పటికీ సొమ్ములు చెల్లించకుండా రైతులను కష్టాలు పాలు చేశారని తెలియజేశారు. అప్పటి ప్రభుత్వంలో ఉన్న ధాన్యం రైతుల బకాయిలు 1678 కోట్ల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు. ఎన్డిఏ కొత్త ప్రభుత్వంలో రైతులు ధాన్యం అమ్ముకుంటే 48 గంటల్లోపే రైతులకు సొమ్ములు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు అందజేయడం జరిగిందని, దీపావళి నుండి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసే కార్యక్రమంలో భాగంగా మొదటి సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత ఇసుక పథకంలో భాగంగా, ఇసుక ఎడ్ల బండిపై, ట్రాక్టర్‌పై తీసుకెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. సీనరేజి లేదని, జీఎస్టీ బారం లేకుండా ఉచిత ఇసుక అందజేస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ప్రస్తుతం బస్సులు కొరత ఉండటంతో ఉన్న బస్సులు శిథిలం అవడంతో ఎన్డీఏ ప్రభుత్వం కొత్త బస్సులు కొంటుందని, ఇందులో భాగంగా ఎప్పటికీ 1470 బస్సులు కొనడం జరిగిందన్నారు. ఇంకా 1500 బస్సులు అవసరం ఉంటుందని కొత్త బస్సులు కొనడం పూర్తయిన వెంటనే మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ గోకవరం డిపో ఆధ్వర్యంలో ఈరోజు కొత్త బస్సు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే గోకవరం నుండి కోరుకొండ మీదుగా బుచ్చంపేట రాజమండ్రి బస్ సర్వీస్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా రాజానగరం మండలంలో రాజమండ్రి వరకు కొత్త సర్వీస్ ఏర్పాటు చేశామని వివరించారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామన్నదొర, అసిస్టెంట్ మేనేజర్ అప్పారావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేసిన 10 లక్షల 70 వేల రూపాయలు 11 మంది లబ్ధిదారులకు శుక్రవారం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి, జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు ముక్క రాంబాబు, గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ వీర గణేష్, గళ్ళ రంగా, తన్నీరు తాతాజీ, చిట్టిప్రోలు సత్తిబాబు, బొమ్ముల గంగరాజు, తాటికొండ శ్రీను, తాటికొండ బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగల శ్రీనివాస్, మాధబోయిన అప్పారావు, మాత ప్రభు, బడగల్లపాటి శ్రీనివాస్,ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com